
RNI TELTEL/2024/89620

నేటి

# శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






# చల్లటి కబురు చెప్పిన ఐఎండీ

మొదటి పేజి తరువాయి

ఈసారి ముందుగానే నైరుతి రుతుపవనాలు రానున్నాయి. ఈ నెల 14 లేదా 15న అండమాన్ తాకొచ్చని ఐఎండీ అంచనా వేసింది. దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఈసారి ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ పేర్కొంది. దక్షిణాది, పశ్చిమ భారతంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఈశాన్య రాష్ట్రాల్లో తక్కువగా వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని ఐఎండీ వెల్లడించింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, రాజస్థాన్‌లో మే 7 వరకు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు, 30-40 కిమీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. ఉత్తరప్రదేశ్‌లో మే 4 నుండి మే 7 మధ్య వర్షాలు, ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశముందని ఐఎండీ తెలిపింది. మే 3,4 జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో వడగండ్ల వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్-మణిపూర్-మిజోరం-త్రిపుర ప్రాంతాల్లో మే 3 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తమిళనాడు, పుదుచ్చేరి, కేరళలో మే 4 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తెలంగాణలో సాధారణంగా మే రెండో వారం తర్వాత తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ ఈసారి ఏప్రిల్ రెండో వారం నుంచే ఉష్ణోగ్రతలు అత్యధికంగా రికార్డవుతున్నాయి. సాధారణ ఉష్ణోగ్రతల కంటే 2 డిగ్రీల నుంచి 4 డిగ్రీల సెల్సియస్ వరకు అధిక ఉష్ణోగ్రతలు వరుసగా నమోదు కావడాన్ని హీట్‌వేవ్ (వడగాడ్పులు)గా పరిగణిస్తారు.

ఈసారి ముందుగానే నైరుతి రుతుపవనాలు మే లోనే వర్షాలు..?

ఈ లెక్కన రాష్ట్రంలో ఏప్రిల్ 14 నుంచి వరుసగా చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 డిగ్రీల నుంచి 5 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యాయి. దీంతో ఏప్రిల్‌లోనే ఏకంగా 14 రోజులపాటు హీట్‌వేవ్ ప్రభావం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఇక మేలో తొలిరోజునే 42 డిగ్రీల నుంచి 45 డిగ్రీల మేర సగటు ఉష్ణోగ్రతలు నమోదవగా ఈ నెలలో ఇంతకు మించి ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. వడగాడ్పుల రోజులు సైతం అత్యధికంగా ఉండే అవకాశం ఉందని అంటున్నారు.

### జెన్ జీ లక్ష్యంగా టీఆర్ఎస్ ముందుకు వెళుతుంది..

## కాంగ్రెస్‌ను గద్దె దించుతాం: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: తెలంగాణ జాగృతి సంస్థ ఇకపై ఎన్జీవోగా పనిచేస్తుందని, తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెన్ జీ యువతే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ప్రస్తుత ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూనే తమ పార్టీ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. తెలంగాణ ఉద్యమకారులను గౌరవించుకునే క్రమంలో లక్ష సూపర్ న్యూమరికల్ ఉద్యోగాలను క్రియేట్ చేస్తామని కవిత హామీ ఇచ్చారు. అలాగే 'పాంచజన్యం' పేరుతో ప్రజల్లోకి వెళ్తామని, సర్వోదయ తెలంగాణే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎంతటి పెద్ద జబ్బు చేసినా పేదలకు నాణ్యమైన వైద్యం, విద్యను పూర్తిగా ఉచితంగా అందించడమే తమ విధానమని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల రైతులు ధాన్యం కుప్పలపైనే ప్రాణాలు విడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం వస్తే రైతులకు ధాన్యం అమ్ముకునే విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి ఇక్కడ ఉన్నా, ఆయన సిమ్ కార్డు మాత్రం ఢిల్లీలో ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని... మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లు, ఓవర్ సీస్ స్కాలర్‌షిప్‌ల గురించి సీఎం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. సెక్రటేరియట్‌లో దివ్యాంగుల కోసం కనీస సౌకర్యాలు లేకపోవడం ప్రభుత్వ అలసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. సాధారణ పరిస్థితుల్లో 800 రోజులు, బోనస్ రోజులు కలిపితే మరో 1000 రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయని.. ఈ వెయ్యి రోజులు కాళ్లకు బలపం కట్టుకుని తిరుగుతామని కవిత ప్రకటించారు. కాంగ్రెస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తామని చెప్పారు.

## విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష

మొదటి పేజి తరువాయి



భారీ డేటా సెంటర్లకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. సోలార్ పవర్ పైన స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలని చెప్పారు. సోలార్ స్టాల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ల పక్కనే సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. ?పైలట్ ప్రాజెక్ట్ కింద భూమి అందుబాటులో ఉన్న చోట ఉమ్మడి జిల్లాలో రెండు సబ్ స్టేషన్ల పక్కన ప్రయోగాత్మకంగా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టే 18 సోలార్ పవర్ ప్లాంట్లు (హైదరాబాద్ మినహా ఉమ్మడి తొమ్మిది జిల్లాల్లో జిల్లాకు రెండు చొప్పున) నిర్మాణానికి నోడల్ అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. విద్యుత్ శాఖలో సరఫరా లోపాలు, మెరుగైన విద్యుత్ సరఫరాకు ఏఐ సాంకేతికతను వినియోగించుకోవాలని చెప్పారు. తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ లో చేరికపై ఉద్యోగులు, సిబ్బందికి ఉన్న అపోహలు తొలగించాలని అధికారులను ఆదేశించారు.

### కిందస్థాయి సిబ్బందితో ఫ్రెండ్లీగా ఉండండి..

## ఆర్టీసీ అధికారులతో పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,: ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. నిన్న(శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కిందిస్థాయి సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని సూచించారు.సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు. డిపో మేనేజర్లు, ఆర్టీసీ సిబ్బంది.. ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. మే 17 లోగా డిపోలు, బస్ స్టేషన్లలో కార్మికులకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ఆదేశించారు. టాయిలెట్స్, మంచి నీటి సౌకర్యం, ప్లాంటేషన్, పరిశుభ్రత పాటించాలన్నారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఆర్టీసీలో మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఖమ్మం, మెదక్, రంగారెడ్డి, నారాయణఖేడ్, బాన్సువాడ, ఇల్లందు లాంటి కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో ఆర్ఎంలు, డిపో మేనేజర్‌లు సమీక్షించుకోవాలన్నారు. టికెట్‌కు సంబంధించి ఏదైనా ఇబ్బందులు జరిగితే చర్యలు తీసుకోవాలని.. సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదన్నారు. సంస్థలో ఇంటర్నల్ ఎటాక్ అనేది ప్రమాదకరమైన విషయమని అన్నారు. ప్రతి రెండో మంగళవారం ఆర్టీసీ సిబ్బంది సమస్యలు వినడానికి అన్ని డిపోల్లో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని.. డిపో మేనేజర్లు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్లు.. గ్రామ సర్పంచ్ నుంచి మొదలు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంచి ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. 'ఏదైనా సమస్య మీ స్థాయిలో పరిష్కారం కాకపోతే ఆర్టీసీ ఎండీ స్థాయిలో పరిష్కారం చేద్దాం. సిబ్బంది పట్ల సానుకూలంగా ఉండాలి. మంత్రి నుంచి సిబ్బంది వరకు అందరం కలిసి పని చేద్దాం. ఆర్టీసీ సమ్మెలో కార్మికులు డిమాండ్ చేసిన సమస్యలను పరిష్కారం చేస్తున్నామని.. భవిష్యత్తులో మంచి ఫలితాలను సాధించే దిశగా ముందుకు వెళ్దామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. జూమ్ సమావేశంలోఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, ఆర్ఎంలు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీఎంలు పాల్గొన్నారు.

### ఛత్తీస్‌గఢ్‌లో మందుపాతర తొలగిస్తుండగా పేలుడు..

## ముగ్గురు జవాన్ల మృతి



ఢిల్లీ: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు గతంలో అమర్చిన శక్తిమంతమైన ఐఈడీ (ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్) పేలడంతో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) జవాన్ల ప్రాణాలు కోల్పోయారు. మరో జవాను తీవ్రంగా గాయపడ్డాడు. మందుపాతరలు తొలగించే ఆపరేషన్ (డీమైనింగ్) నిర్వహిస్తుండగా శనివారం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, కాంకేర్-నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దుల్లో భద్రతా బలగాలు డీమైనింగ్, ఏరియా డామినేషన్ ఆపరేషన్లు చేపట్టాయి. ఇందులో భాగంగా ఛోటే బేతియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ బృందం మావోయిస్టులు అమర్చిన బాంబులను గుర్తించి నిర్వీర్యం చేసే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలో ఒక ఐఈడీ ఊహించని విధంగా పేలింది. ఈ పేలుడులో ఇన్‌స్పెక్టర్ సుఖ్‌రామ్ వట్టి, కానిస్టేబుల్ కృష్ణ కోమ్రా, కానిస్టేబుల్ సంజయ్ గఢ్‌పాలే అక్కడికక్కడే మృతి చెందారు. మరో కానిస్టేబుల్ పర్మానంద్ కోమ్రా తీవ్రంగా గాయపడగా, అతనికి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనపై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పట్టిలింగం స్పందించారు. "ఇటీవలి కాలంలో లొంగిపోయిన మావోయిస్టులు, నిఘా వర్గాల సమాచారంతో వందలాది ఐఈడీలను గుర్తించి నిర్వీర్యం చేశాం. కానీ, నేటి దురదృష్టకర ఘటనలో ఓ ఐఈడీని నిర్వీర్యం చేస్తున్న సమయంలో అది పేలింది" అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ల కోసం డీఆర్‌జీ దళాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మార్చి 31న రాష్ట్రాన్ని సాయుధ మావోయిస్టు రహితంగా ప్రకటించిన తర్వాత ఇదే మొదటి పేలుడు కావడం గమనార్హం.

# దీదీకి షాకిచ్చిన బీజేపీ త్రయం

మొదటి పేజి తరువాయి

సంస్థాగత నైపుణ్యాలకు మారుపేరైన బన్సాల్.. భూపేంద్ర యాదవ్, బిప్లబ్ దేబ్ వంటి హేమాహేమీలతో కలిసి తన సైలెంట్ ఆపరేషన్‌తో టీఎంసీ అధినేత్రిని ఉక్కిరిబిక్కిరి చేసిన తీరు చర్చనీయాంశంగా మారింది.

క్షేత్రస్థాయిలో ప్రకంపనలు

'భయం వీడండి, నమ్మకం ఉంచండి' అనే బలమైన నినాదంతో సునీల్ బన్సాల్ బెంగాల్ రణరంగాన్ని సిద్ధం చేశారు. భారీ బహిరంగ సభల కంటే చిన్నపాటి స్ట్రీట్ మీటింగ్స్‌పైనే ఆయన ఎక్కువ దృష్టి పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 53 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకంగా 12,000 వీధి సభలు నిర్వహించారు. అలాగే, ముఖ్యంగా మహిళలు, ఓటర్లతో నేరుగా కనెక్ట్ అయ్యేందుకు లక్షా 65 వేల చిన్న సమావేశాలు ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యేలనే టార్గెట్ చేస్తూ..

ఈ ఎన్నికల్లో బీజేపీ మాస్టర్ ప్లాన్ అందరినీ ఆశ్చర్యపరిచింది. వ్యూహంలో భాగంగా ప్రారంభంలో నేరుగా మమతా బెనర్జీని




లక్ష్యంగా చేసుకోకుండా, టీఎంసీ ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను వాడుకున్నారు. సుమారు 220 నియోజకవర్గాల్లో టీఎంసీ ఎమ్మెల్యేలపై ఛార్జ్ షీట్లు విడుదల చేస్తూ 80కి పైగా ప్రెస్ మీట్లు పెట్టారు. అమిత్ షా స్వయంగా రంగంలోకి దిగి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ వ్యూహాత్మక దాడితో ఏకంగా 77 మంది అభ్యర్థులను మార్చుకోవాల్సిన ఒత్తిడి టీఎంసీపై పడింది. ఆ తర్వాత మొదలైన 10 వేల కిలోమీటర్ల 'పరివర్తన్ యాత్ర' బీజేపీకి మరింత ఊపునిచ్చింది.

బ్రిగేడ్ సభతో బూస్ట్.. భావోద్వేగాల అస్త్రం

'బ్రిగేడ్ మైదానాన్ని గెలిచిన వారే బెంగాల్‌ను గెలుస్తారు' అన్న వాదనను నిజం చేస్తూ, ప్రధాని మోదీ సభకు 5 లక్షల మందికి పైగా హాజరుకావడం మమత శిబిరంలో గుబులు రేపింది. 'మా-మాటి-మానుష్' పేరుతో జరిగిన అకృత్యాలను గుర్తుచేస్తూ, ఆర్జీ కర్, సందేశ్ ఖాళీ బాధితుల కుటుంబాలకు టిక్కెట్లు ఇవ్వడం ద్వారా బెంగాలీల సెంటిమెంట్‌ను బీజేపీ బలంగా తాకింది. యువత, మహిళల కోసం 'యువ కార్డ్', 'మాతృశక్తి కార్డ్' వంటి పథకాలతో నేరుగా వారిని ఆకర్షించారు. మొత్తంగా 640కి పైగా ర్యాలీలతో సునీల్ బన్సాల్ బృందం బెంగాల్‌ను ముట్టడించి, చరిత్ర సృష్టించే దిశగా బలమైన అడుగులు వేసిందని విశ్లేషకులు అంటున్నారు.

## 44 జాతీయ పక్షులు మృతి.. కర్ణాటకలో హై అలర్ట్

తుమకూరు: కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో జాతీయ పక్షుల వరుస మరణాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. పచ్చని పొలాల్లో కనువిందు చేయాల్సిన అందమైన నెమళ్లు, 'సైలెంట్ కిల్లర్' దాటికి విగతజీవులుగా మారుతున్నాయి. 44 నెమళ్ల మృత్యువాత పడటానికి 'హెచ్5ఎన్1 బర్డ్ ఫ్లూ' మహమ్మారే కారణమని ల్యాబ్ రిపోర్టుల్లో నిర్ధారణ కావడం స్థానికులను, అధికారులను భయాందోళనలకు గురిచేస్తోంది.

పక్షుల మరణాల వెనుక..

ఏప్రిల్ 16న తొలిసారిగా వెలుగుచూసిన ఈ విషాదం, వారం రోజుల్లోనే తీవ్ర స్థాయికి చేరుకుంది. తుమకూరు తాలూకా పరిధిలోని కేసరమడు, హిరేహళ్లి, గులూరు గ్రామ పంచాయతీల్లోని వ్యవసాయ క్షేత్రాల్లో ఈ పక్షులు మృతిచెంది కనిపించాయి. అటవీ శాఖ అధికారుల గాలింపు చర్యల్లో ఈ దారుణం బయటపడింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, వాటి నమూనాలను భోపాల్‌లోని



ఐసీఏఆర్-ఎన్ఐహెచ్ఎస్ఏడీ ల్యాబ్‌కు పంపగా.. అత్యంత ప్రమాదకరమైన ఎ5చీ1 బర్డ్ ఫ్లూ వైరస్ వల్లే ఈ నెమళ్లు చనిపోయినట్లు వెల్లడయ్యింది. ల్యాబ్ రిపోర్టుల నిర్ధారణతో అటవీ, ఆరోగ్య, పశుసంవర్ధక శాఖలు యుద్ధప్రాతిపదికన సమన్వయంతో చర్యలు చేపట్టాయి. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు, నెమళ్లు మరణించిన ప్రాంతాల చుట్టూ 10 కిలోమీటర్ల పరిధిని 'కంటైన్‌మెంట్ జోన్'గా ప్రకటించారు. ఈ పరిధిలో ఉన్న కోళ్ల ఫారాల నిర్వాహకులకు అత్యవసర మార్గదర్శకాలు జారీ చేశారు. అయితే ఏప్రిల్ 23 తర్వాత కొత్తగా ఎలాంటి నెమళ్ల మరణాలు నమోదు కాకపోవడం కాస్త ఊరటనిచ్చే అంశం.

ఆరోగ్య శాఖ అప్రమత్తం

బర్డ్ ఫ్లూ నిర్ధారణ నేపథ్యంలో తుమకూరు జిల్లా అంతటా వైద్యారోగ్య శాఖ హై అలర్ట్ ప్రకటించింది. తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు, ఫ్లూ వంటి లక్షణాలతో వచ్చే రోగుల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్ని ఆసుపత్రులను ఆదేశించింది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పీపీఈ కిట్లు, ట్రిబుల్ లేయర్ మాస్కులు, ఓసెల్టామివిర్ మందుల నిల్వలను తగినంతగా అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

## వరంగల్‌కు మహర్దశ..

### మే 10న కాకతీయ మెగా పార్క్‌ను ప్రారంభించనున్న ప్రధాని



హైదరాబాద్: తెలంగాణలోని వరంగల్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ ఈ పార్క్‌ను వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఇవాళ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. హైదరాబాద్ నుంచి ప్రధాని ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. ప్రపంచ స్థాయి సమీకృత టెక్స్‌టైల్ హబ్‌గా ఈ పార్కును తీర్చిదిద్దినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఈ పార్కు ద్వారా టెక్స్‌టైల్ తయారీ, ఉపాధి, ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ '5యఫ్' (ఫామ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారెన్) దార్శనికతకు అనుగుణంగా టెక్స్‌టైల్ విలువ గొలుసును బలోపేతం చేసేందుకు ఈ పార్కును అభివృద్ధి చేసినట్లు వివరించారు. దాదాపు 1,327 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ పార్కు దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 1,695.54 కోట్లు కాగా, దీని ద్వారా రూ. 6,000 కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే రూ. 3,800 కోట్లకు పైగా పెట్టుబడులు ఖరారైనట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్కులోని 62 శాతం స్థలాన్ని యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయించినట్లు తెలిపారు. ఈ మెగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత 24,400 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని అంచనా. ఇప్పటికే దాదాపు 2,000 ఉద్యోగాలు సృష్టించబడ్డాయని కిషన్ రెడ్డి తెలిపారు. అంతర్గత రోడ్లు, వీధి దీపాలు వంటి పనులు పూర్తయ్యాయని, 232 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, 12 ఎంఎల్‌డి నీటి సరఫరా వ్యవస్థ, వ్యర్థ జల శుద్ధి ప్లాంటు వంటి కీలకమైన మౌలిక సదుపాయాల పనులు చివరి దశలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లో పీఎం మిత్ర పార్కులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించిన విషయం తెలిసిందే. తెలంగాణలోని వరంగల్‌తో పాటు తమిళనాడు, గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలలో ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నారు.

### ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో

## మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలి: షర్మిల



అమరావతి: వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కేంద్ర ప్రభుత్వం మరియు ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఓట్ల కోసం వేషాలు కట్టి, ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలపై 'బండ బాదుడు' మోపడం మోదీకి అలవాటుగా మారిందని ఆమె ఘాటుగా విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత కేంద్రం ఇచ్చిన అతిపెద్ద గిఫ్ట్ ఈ ధరల పెంపేనని షర్మిల ఎద్దేవా చేశారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై ఒకేసారి రూ. 993, 5 కిలోల సిలిండర్‌పై రూ. 549 పెంచిన ఘనత మోదీకే దక్కుతుందని ఆమె అన్నారు. కేవలం ఆరు నెలల్లోనే రూ. 1,513 పెంచడం దేశ చరిత్రలోనే ఇది తొలిసారి అని, ఈ ఏడాదిలోనే ధర 80 శాతం పెరిగిందని ఆరోపించారు. ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ ధరల పెంపు సామాన్యులకు వాతలు పెట్టడమేనని, బయట తినేవారిపై పెనుభారంగా మారుతుందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. టీ స్టాల్స్, చిన్న హోటళ్లు నడుపుకునే వ్యాపారుల జీవితాలను అగమ్యగోచరంగా మార్చారని, విద్యార్థులు, వలస కార్మికుల నడ్డి విరిచారని విమర్శించారు. చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు లాభాలు ఆర్జించిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ధరలు పెరిగాయని ప్రజలపై భారం వేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. పెంచిన ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు షర్మిల స్పష్టం చేశారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి కేసీఆర్ కోవర్ట్: ధర్మపురి అర్వింద్

హైదరాబాద్: నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కాంగ్రెస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గ్యాస్ ధరల పెరుగుదలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలను 'పిల్ల చేష్టలు'గా అభివర్ణించారు. కనీసం దుస్తులు, చెప్పులు కూడా సరిగా వేసుకోవడం తెలియని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష నేతగా ఉండటం సిగ్గుచేటంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి చేపట్టిన తర్వాత ప్రజాక్షేమం కంటే తన కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకోవడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారని అర్వింద్ ఆరోపించారు. రేవంత్ పాలనలో రాష్ట్రానికి చేకూరిన ప్రయోజనం ఏమీ లేదని ఆయన విమర్శించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు 'కోవర్ట్' అని సంబోధిస్తూ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని శాఖల కంటే సివిల్ సప్లై శాఖలోనే భారీగా అవినీతి జరుగుతోందని అన్నారు. ఇరిగేషన్ శాఖలో కూడా కేసీఆర్ మనుషులనే ఉద్యోగులుగా కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కంటే ఉత్తమ్ శాఖలో జరుగుతున్న అవినీతి పెద్దదని ఆయన వ్యాఖ్యానించారు. కాళేశ్వరం అక్రమాల విషయంలో కేసీఆర్ కుటుంబాన్ని రక్షించేందుకు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.

## 180కి పైగా సీట్లు గెలుస్తాం, విజయ్ ముఖ్యమంత్రి అవుతారు



ఢిల్లీ: తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో, విజయ్ నేతృత్వంలోని తమ పార్టీ 234 స్థానాలకు గాను 180 నుంచి 200 నియోజకవర్గాల్లో విజయం సాధిస్తుందని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఎగ్జిక్యూటివ్ చీఫ్ కోఆర్డినేటర్ కేఏ సెంగొట్టయాన్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ పార్టీ కూడా మెజారిటీ సాధించదనే పరిస్థితి ఉండదని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కావాల్సిన స్థానాలు తాము తప్పకుండా గెలుస్తామని, విజయ్ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. తమ నాయకుడు విజయ్ దూరదృష్టితో పాలన అందిస్తారని పేర్కొన్నారు. 2026 ఎన్నికల విజయం తమకు చారిత్రాత్మకమైనదని అన్నారు. విజయ్ రాత్రనగ, పగలనక కష్టపడ్డారని, ఎన్నో పరీక్షలను ఎదుర్కొన్నారని, మే 4న వచ్చే ఫలితమే సమాధానం చెబుతుందని అన్నారు. ఎన్నికల అనంతరం పొత్తు వార్తలను ఆయన కొట్టిపారేశారు. తమకు స్పష్టమైన మెజారిటీ వస్తుందని తెలిపారు. కాగా, ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని మెజారిటీ ఎగ్జిట్ పోల్ సర్వేలు తెలిపాయి. అయితే విజయ్ ఈ ఫలితాల అనంతరం కింగ్ మేకర్‌గా నిలుస్తారని టుడేస్ చాణక్య, యాక్సిస్ మై ఇండియా అంచనా వేశాయి. అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. ఈ నేపథ్యంలో, సెంగొట్టయన్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## మాజీ స్పీకర్ కోడెల జయంతి.. నివాళులర్పించిన చంద్రబాబు!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభాపతి, దివంగత నేత డాక్టర్ కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోడెల సేవలను స్మరించుకుంటూ సీఎం ఎక్స్ వేదికగా భావోద్వేగపూరిత పోస్ట్ చేశారు. వృత్తిరీత్యా వైద్యుడైన కోడెల, పేద ప్రజల పట్ల ఎంతో కనికరం చూపిస్తూ 'రూపాయి వైద్యుడి'గా సేవలందించి వారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారని చంద్రబాబు కొనియాడారు. కేవలం వైద్యుడిగానే కాకుండా, రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసిన కోడెల... సంఘవిద్రోహ శక్తులు, ఫ్యాక్షనిస్టులకు భయపడకుండా ధైర్యంగా ఎదురొడ్డి నిలిచిన ధీశాలి అని గుర్తు చేసుకున్నారు. పల్నాడు ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషిని, ఆయనకున్న దూరదృష్టిని ప్రశంసిస్తూ... కోడెల శివప్రసాదరావు లాంటి నాయకుడి సేవలు మరువలేనివని సీఎం తన సందేశంలో పేర్కొన్నారు.

## పుట్టపర్తి దశ మార్చనున్న డీఆర్‌డీవో..

# రూ.15,000 కోట్లతో యుద్ధ విమానాల తయారీ కేంద్రం

మొదటి పేజి తరువాయి

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏకంగా రూ.15,000 కోట్ల పెట్టుబడితో ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డీఆర్‌డీవో (రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ) ముందుకు వచ్చింది. ఈ నెల 15న సీఎం చంద్రబాబు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు రాకతో శ్రీసత్యసాయి జిల్లా దేశ రక్షణ రంగ పటంలో కీలక స్థానాన్ని సంపాదించనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) మోడల్ యుద్ధ విమానాలను తయారు చేయనున్నారు. దేశీయంగా, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించే ఈ విమానాలను భారత వైమానిక దళం, నౌకాదళం కోసం వినియోగిస్తారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న సుఖోయ్ ఎస్‌యూ-30 యుద్ధ విమానాలకు ప్రత్యామ్నాయంగా వీటిని అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 600 ఎకరాల భూమిని డీఆర్‌డీవోకు కేటాయించింది. భవిష్యత్ అవసరాల కోసం మరో 400 ఎకరాలను కూడా అందుబాటులో ఉంచింది. నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేసి, 2029 నాటికి మొదటి నమూనాను సిద్ధం చేయాలని, 2035 నాటికి పూర్తిస్థాయిలో విమానాల ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.



ఏరోస్పేస్ హబ్‌గా శ్రీసత్యసాయి జిల్లా

ఈ ఒక్క ప్రాజెక్టుతోనే కాకుండా శ్రీసత్యసాయి జిల్లా క్రమంగా ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. ఇప్పటికే పాలసముద్రం వద్ద రూ.500 కోట్ల పెట్టుబడితో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్) వెయ్యి ఎకరాల్లో డిఫెన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే మడకశిరలో కల్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ రూ.2,500 కోట్ల వ్యయంతో వెయ్యి ఎకరాల్లో డిఫెన్స్ ఎనర్జిటిక్స్ తయారీ కాంప్లెక్స్‌ను నిర్మించనుంది. ఇప్పుడు డీఆర్‌డీవో ప్రాజెక్టు కూడా తోడవడంతో జిల్లా పారిశ్రామిక స్వరూపం పూర్తిగా మారిపోనుంది. బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రాంతం ఉండటం పరిశ్రమల ఏర్పాటుకు కలిసివస్తోంది. బెంగళూరు చుట్టుపక్కల రక్షణ రంగ విస్తరణకు అవకాశాలు తగ్గడంతో కంపెనీలన్నీ శ్రీసత్యసాయి జిల్లా వైపు చూస్తున్నాయి. జిల్లాలోని పుట్టపర్తిలో విమానాశ్రయం అందుబాటులో ఉండటం కూడా ఈ ప్రాజెక్టులకు అదనపు బలంగా మారింది. ఈ పరిణామాలతో రానున్న రోజుల్లో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాంతానికి రావడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.

RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 32, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 03 - మే - 2026 , వెల రూ.5/-

## దీదీకి షాకిచ్చిన బీజేపీ త్రయం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ దేశ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మమతా బెనర్జీ కంచుకోటను బద్దలు కొడుతూ బీజేపీ అనూహ్య ఆధిక్యం దిశగా




దూసుకుపోతుండటం వెనుక ఒక అదృశ్య శక్తి ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఆయనే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్. సంస్థాగత నైపుణ్యాలకు మారుపేరైన బన్సాల్.. భూపేంద్ర యాదవ్, బిప్లబ్ దేబ్ వంటి హేమాహేమీలతో కలిసి తన సైలెంట్ ఆపరేషన్‌తో టీఎంసీ అధినేత్రిని ఉక్కిరిబిక్కిరి చేసిన తీరు చర్చనీయాంశంగా మారింది.

## 44 జాతీయ పక్షులు మృతి.. కర్ణాటకలో హై అలర్ట్




కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో జాతీయ పక్షుల వరుస మరణాలు తీవ్ర కలకలం

'హెచ్5ఎన్1 బర్డ్ ఫ్లూ' మహమ్మారే కారణమని ల్యాబ్ రిపోర్టుల్లో నిర్ధారణ

ఏప్రిల్ 16న తొలిసారిగా వెలుగుచూసిన ఈ విషాదం

తుమకూరు: కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో జాతీయ పక్షుల వరుస మరణాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. పచ్చని పొలాల్లో కనువిందు చేయాల్సిన అందమైన నెమళ్లు, 'సైలెంట్ కిల్లర్' దాటికి విగతజీవులుగా మారుతున్నాయి.

## చల్లటి కబురు చెప్పిన ఐఎండీ

ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ఎండలు భగ్గుమంటున్నాయి.. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో




నమోదవుతున్నాయి. తెలంగాణలో సాధారణంగా మే రెండో వారం తర్వాత తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. కానీ ఈసారి ఏప్రిల్ రెండో వారం నుంచే ఉష్ణోగ్రతలు అత్యధికంగా రికార్డవుతున్నాయి. వడగాడ్పులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. ఈసారి ముందుగానే నైరుతి రుతుపవనాలు రానున్నాయి.

# జెన్ జీ లక్ష్యంగా టీఆర్ఎస్ ముందుకు వెలుతుంది.. కాంగ్రెస్‌ను గద్దె దించుతాం: కల్వకుంట్ల కవిత

ఇకపై తెలంగాణ జాగృతి ఎన్జీవోగా పని చేస్తుందన్న కవిత

తెలంగాణ ఉద్యమకారుల కోసం లక్ష సూపర్ న్యూమరికల్ ఉద్యోగాలను క్రియేట్ చేస్తామని హామీ

రేవంత్ ఇక్కడ ఉన్నా.. సిమ్ కార్డు ఢిల్లీలో ఉంటుందని ఎద్దేవా




హైదరాబాద్: తెలంగాణ జాగృతి సంస్థ ఇకపై ఎన్జీవోగా పనిచేస్తుందని, తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెన్ జీ యువతే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని ఆ పార్టీ అధ్యక్షురాలు

# విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష




★విద్యుత్ సరఫరాకు అవసరమైన సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు

★సోలార్ పవర్ పైన స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలి

★విద్యుత్ సబ్‌స్టేషన్ల పక్కనే సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు.

★పైలట్ ప్రాజెక్ట్ కింద చేపట్టే 18 సోలార్ పవర్ ప్లాంట్లు నిర్మాణానికి నోడల్ అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు

హైదరాబాద్: రాష్ట్రంలో నూతన పారిశ్రామిక వాడలు, హైస్పీడ్ రైల్ కారిడార్లు, ట్రిపుల్ ఆర్ వంటి అభివృద్ధి ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో డిమాండ్‌కు తగిన విద్యుత్ సరఫరాకు అవసరమైన సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు. విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రి గారు ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారితో కలిసి ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలోఎంపీ వేం నరేందర్ రెడ్డి గారితో పాటు ఇంధన శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా ప్రాధాన్యక్రమంలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి అనుమతులు ఇవ్వాలని అధికారులకు చెప్పారు. భారీ డేటా సెంటర్లకు అవసరమైన అనుమతులు మంజూరు

## ఛత్తీస్‌గఢ్‌లో మందుపాతర తొలగిస్తుండగా పేలుడు..

# ముగ్గురు జవాన్ల మృతి

- ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో ఐఈడీ పేలుడు
- ఈ ఘటనలో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు మృతి, మరొకరికి గాయాలు
- డీమైనింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఈ దుర్ఘటన
- మావోయిస్టులు గతంలో అమర్చిన బాంబుగా పోలీసుల అనుమానం
- రాష్ట్రాన్ని మావోయిస్టు రహితంగా ప్రకటించాక ఇదే మొదటి పేలుడు




## కిందస్థాయి సిబ్బందితో ఫ్రెండ్లీగా ఉండండి.. ఆర్టీసీ అధికారులతో పొన్నం ప్రభాకర్




## వరంగల్‌కు మహర్దశ..

### మే 10న కాకతీయ మెగా పార్క్‌ను ప్రారంభించనున్న ప్రధాని




- ఈ నెల 10న వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభం
- హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- రూ.6,000 కోట్లకు పైగా పెట్టుబడులు.. 24,400 మందికి ఉపాధి అంచనా
- 1,327 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటిగా నిర్మాణం

## 180కి పైగా సీట్లు గెలుస్తాం, విజయ్ ముఖ్యమంత్రి అవుతారు




ఎన్నికల అనంతరంపోత్తు వార్తలను కొట్టిపారేసిన టీవీకే పార్టీ

విజయ్ దూరదృష్టితో రాష్ట్రాన్ని పాలిస్తారని వ్యాఖ్య

# లోకేశ్ పై వెంకయ్యనాయుడు ప్రశంసలు



అమరావతి: ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరుపై భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం గొలగమూడిలో ఈరోజు పర్యటించిన ఆయన, శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి జీవిత చరిత్ర 'విశ్వంభరుడు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్య, కుటుంబం మరియు సామాజిక విలువలపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విద్యాశాఖలో వస్తున్న మార్పులను వెంకయ్యనాయుడు ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన ఘనతను ఆయన కొనియాడారు. విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని, మంచి పనులు చేసే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఇక, "నా కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్‌ల వ్యాపారాల్లో నేను జోక్యం చేసుకోను. నా రాజకీయాల్లోకి వారు రావొద్దు అని మా మధ్య ఒక గౌరవ ఒప్పందం ఉంది" అని ఆయన తెలిపారు. నేటి కాలంలో తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించడం లేదని, టీవీలు, మొబైళ్లకే పరిమితం అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలతో గడపడం ద్వారానే మంచి విలువలను అందించగలమని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలోని పరిస్థితులపై వెంకయ్యనాయుడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ పత్రికల్లో వస్తున్న కొన్ని వార్తలను చూస్తుంటే సిగ్గేస్తోందని, పాశ్చాత్య వ్యామోహంలో పడి మన సంస్కృతిని విస్మరిస్తున్నామని మండిపడ్డారు. సమాజం గతితప్పినప్పుడే యోగి భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వంటి మహానుభావులు జన్మిస్తారని, ఆధ్యాత్మికత వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు.

- పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఘనతను ప్రశంసించిన వెంకయ్యనాయుడు
- లోకేశ్ తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని ప్రశంస
- తల్లిదండ్రులు పిల్లలకు సమయం కేటాయించడం లేదని ఆవేదన

## పుట్టపర్తి దశ మార్చనున్న డీఆర్‌డీవో.. రూ.15,000 కోట్లతో యుద్ధ విమానాల తయారీ కేంద్రం




★శ్రీసత్యసాయి జిల్లాలో రూ.15,000 కోట్లతో డీఆర్‌డీవో భారీ ప్రాజెక్ట్

★పుట్టపర్తిలో ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ కేంద్రం ఏర్పాటు

★ఈ నెల 15న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపనకు సన్నాహాలు

★రక్షణ, ఏరోస్పేస్ హబ్‌గా వేగంగా మారుతున్న శ్రీసత్యసాయి జిల్లా

★బెంగళూరుకు సమీపంగా ఉండటంతో జిల్లాకు పెరుగుతున్న ప్రాధాన్యత

అమరావతి: ఏపీలో ఏరోస్పేస్, రక్షణ రంగం పరుగులు పెట్టనుంది. రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్ట్ రాబోతోంది. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఏకంగా రూ.15,000 కోట్ల పెట్టుబడితో ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు

## ఈ అద్భుత ఘనకార్యానికి గుర్తుగా దేశంలోని మ్యూజియంలలో మోదీ పేరును సువర్ణాక్షరాలతో రాయించాలి: షర్మిల




★వాణిజ్య గ్యాస్ ధరల పెంపుపై ప్రధాని మోదీపై షర్మిల ఫైర్

★ఎన్నికల తర్వాత ప్రజలపై భారం మోపడం మోదీకి అలవాటు

★ఒకేసారి రూ. 993 పెంచి సామాన్యుల నడ్డి విరిచారని ఆరోపణ


## మజ్జిగ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు దాసరి పూర్ణ




ఖమ్మం, నేటి శుభోదయ :: మోతుకూరి చంద్రకళ, రామకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం కాంగ్రెస్ జిల్లా నాయకులు దాసరి పూర్ణ ప్రారంభించారు. నగరంలోని పాకబండ బజార్ రోడ్ నందు మోతుకూరి చంద్రకళ, రామకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణ పాల్గొని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి రామకృష్ణ నాకు మంచి స్నేహితులు అని ఆయన సేవా దృక్పథం తో ఉంటారని అదేవిధంగా ఈ ట్రస్ట్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఈ మధ్యనే వరంగల్ లో అన్నప్రసాద వితరణ చేశారని మోతుకూరి రామకృష్ణ 2 వ వర్ధంతి సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 ల మందికి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు అధ్యక్షురాలు చంద్రకళ మాట్లాడుతూ ఆయన సేవలను ఆయన ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రేఖ, లక్ష్మణ్ గౌడ్, హావెల్స్ షోరూం అధినేత జాడే సురేష్, ప్రముఖులు దుద్దుకూరి సుధాకర్, చెరుకుపల్లి కవి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గజ్జెల నవ్యజ, రంజిత్ కుమార్, సుమతి, శకుంతల, ఓదెలు భవాని, నరేష్, త్రివేణి, అన్నపూర్ణ, వీరబాబు, సబనా, ఉష, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ శుభ కార్యక్రమంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: తీవ్రమైన ఉష్ణోగ్రతలకు, వాతావరణం వేడెక్కి ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇదే సమయంలో వివాహ ముహూర్త వేళలు ఉండటం వలన బంధుమిత్రులు, రాజకీయ నాయకులు మొహమాటం కోసమైనా హాజరు కావలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలోకామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన జాటోత్ భద్రాజీ –రంగమ్మ ల దంపతుల కుమారుడు ప్రసాద్




–మౌనిక ( కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన గుగులోత్ బాబురావు –కైక దంపతుల కూతురు ) వివాహానికి మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు వివాహ శుభ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి కలకాలం చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రుక్కితండా సర్పంచ్ గుగులోత్ రమాదేవి, గుగులోత్ రవి మాజీ ఉపసర్పంచ్ కొమ్మి నేని శ్రీనివాసరావు, మేకల మల్లిఖార్జునరావు, జాటోత్ రామా,జాటోత్ భద్రాజీ, రంగమ్మ, గుగులోత్ కిషన్, కురసం రవి, జాటోత్ భాస్కర్ రావు, జాటోత్ మంగుతు,జాటోత్ హరికిషన్, గుగులోత్ శ్రీనివాస్, గుగులోత్ సక్రామ్, పరిగల లింగం, కురసం శోభన్ బాబు, గుగులోత్ దేవుసింగ్ బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు

: హౌసింగ్ పీడీ శ్రీనివాస్

– సమగ్ర విచారణలో ఆరోపణలు నిరాధారం– అసత్య ప్రచారాలను నమ్మవద్దు


– పాలేరులో మంజూరైన ఇందిరమ్మ ఇంటిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ




ఖమ్మం, నేటి శుభోదయ ::: బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు చేసినట్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దనీ హౌసింగ్ పీడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పాలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఏప్రిల్ 29న నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారు నీలమ్మ మాట్లాడిన అంశంపై వివిధ మాధ్యమాలలో వస్తున్న ప్రచారాలపై లబ్ధిదారుని అర్హతపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర విచారణ నిర్వహించారనీ, ఈ మేరకు కూసుమంచి మండల అభివృద్ధి అధికారి టి. జశ్వంత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈలతో కలిసి సంబంధిత లబ్ధిదారు పిల్లి నీలమ్మ ఇంటిని ప్రత్యక్షంగా సందర్శించి అర్హతలను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు. విచారణలో లబ్ధిదారు కుటుంబం బీపీఎల్ వర్గానికి చెందినదిగా నిర్ధారించబడింది అని, వారి కుటుంబానికి ప్రస్తుతం ఎటువంటి భూమి యాజమాన్యం లేదని తేలిందన్నారు. ఫీల్డ్ విజిట్ సమయంలో గమనించిన నివాస గృహం గతంలో పాడు బడిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు.ఇందిరమ్మ కమిటీతో పాటు సంబంధిత అధికారుల సిఫార్సుల మేరకు గృహం మంజూరు చేపట్టినట్లు, కుటుంబ నేపథ్యం పరిశీలించగా, పిల్లి మల్లయ్య వృత్తిరీత్యా మత్స్యకారుడు కాగా, నీలమ్మ దినసరి కూలి కార్మికురాలిగా జీవనం సాగిస్తున్నారని తెలిసింది.గతంలో జీవనోపాధి అవసరాల కోసం కొంత భూమిని విక్రయించినట్లు, అలాగే ఒక సంతానాన్ని విదేశాలకు పంపేందుకు కొంత మొత్తం రుణం తీసుకున్నట్లు విచారణలో వెల్లడైందనీ, కుటుంబంలోని కుమార్తె ఇంజినీరింగ్ (ఈఈఈ) పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో లేరనీ తెలిపారు. పై అంశాలన్నింటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, గృహ మంజూరు పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరిగిందని, అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు చేశారనే ఆరోపణలు అసత్యమని హౌసింగ్ పీడీ స్పష్టం చేశారు. ఇంకా కుటుంబంలోని కుమారుడు ఉన్నత విద్య కోసం లండన్‌కు వెళ్లిన సందర్భంలో, మొత్తం 16,560 పౌండ్ల ట్యూషన్ ఫీజులో 16,000 పౌండ్లు యూనివర్సిటీ ఆఫ్ సాల్ఫోర్డ్ మాంచెస్టర్ నుండి గ్లోబల్ గోల్డ్ ఎక్సెలెన్స్ స్కాలర్‌షిప్ రూపంలో లభించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇది విద్యార్థి ప్రతిభను ప్రతిబింబించే అంశమని హౌసింగ్ పీడీ పేర్కొన్నారు.విచారణ సందర్భంగా పిల్లి నీలమ్మ మాట్లాడుతూ తాను మొదటిసారి వేదికపై మాట్లాడడంతో పొరపాటు పడ్డానని తెలిపారు. తమ కుమారుడు లిఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన తర్వాతే లండన్‌కు వెళ్లారని, కుమారుడిని విదేశాలకు పంపేందుకు రుణం, తమ అత్త మామలకు సంబంధించిన సుమారు 1.25 గుంటల భూమిని అమ్మి బంధువులు డబ్బులు సమకూర్చారని వివరించారు.తమ కుమార్తె




ఇంజినీరింగ్ (ఈఈఈ) పూర్తి చేసి ప్రైవేట్ రంగంలో పని చేస్తోందని, ప్రభుత్వ ఉద్యోగంలో లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం ఎన్నో కష్టాలు అనుభవించిందని, కొన్నిసార్లు ఆహారం కూడా లేక ఇబ్బందులు పడ్డామని, భర్త మత్స్యకారుడిగా పనిచేస్తుండగా తాను కూలి పనులు చేసి పిల్లలను చదివించా మని, ఎవరినీ మోసం చేయలేదని, దయచేసి తమపై తప్పుడు ప్రచారం చేయవద్దని ఆమె కోరారు.ఈ విషయంపై అసత్య ప్రచారాలను నమ్మవద్దని హౌసింగ్ పీడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.




# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

భద్రాచలం, నేటి శుభోదయ ::: పేదల సంక్షేమానికి తమ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనీ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ముందుగా దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన, సమగ్ర విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదన్నారు. యంగ్ ఇండియా పథకం కింద నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు వసతి, పోషకాహారం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, హాస్టల్ వసతులతో ఈ విద్యాసంస్థ నిర్మించబడుతుందని పేర్కొన్నారు. ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామం నుండి బురదమడుగు వరకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ రహదారి పూర్తయిన తర్వాత చింతగుప్ప, బురదమడుగు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు గణనీయమైన ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. ములకపాడు గ్రామంలోని మినీ స్టేడియంలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌తో



కూడిన మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామీణ యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మినీ ఇండోర్ స్టేడియంలో కల్పించిన సదుపాయాలను కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టులో మంత్రి, కలెక్టర్ కలిసి షటిల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యాలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని, మొదటి విడత విజయవంతంగా పూర్తయిందని, రెండో విడతను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రైతుల సంక్షేమంపై మాట్లాడుతూ ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే దిశగా రహదారులు, విద్య, ఆరోగ్యం, క్రీడా రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా అందిస్తూ సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల, రహదారి, క్రీడా వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, రవాణా, క్రీడా రంగాల్లో పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ద్వారా జిల్లాలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఈ పాఠశాలలో సుమారు 2,000 నుండి 2,500 మంది విద్యార్థులు ఒకేచోట విద్యనభ్యసించే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా కొనసాగుతోందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో ఎస్పి రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ఠ పాల్గొన్నారు.



## మల్కాజిగిరిలో 99 రోజుల కార్యాచరణపై సమీక్ష

ప్రజా సమస్యల పరిష్కారంలో ఆలస్యం వద్దు: జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్



మల్కాజిగిరి, మే 2, (నేటి శుభోదయ):మల్కాజిగిరి పరిధిలోని బృందావన్ గార్డెన్స్‌లో "ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జోనల్ కమిషనర్ శ్రీ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ హాజరై వివిధ శాఖల పనితీరును సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు చేరువగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం జి.ఓ. నం. 3 ప్రకారం ప్రతి సోమవారం నియోజకవర్గాల వారీగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనాభా లెక్కల నమోదు, " సర్ "ద్వారా ఓటర్ నమోదు ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు.శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. రెవెన్యూ శాఖలో ధరణి పెండింగ్ దరఖాస్తులు, మ్యుటేషన్లు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీని శాతానికి శాతం పూర్తి చేయాలని, భూ సమస్యల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ శాఖలో



పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ నిర్వహణపై ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని, వార్డు వారీగా శానిటేషన్ డ్రైవ్‌లు చేపట్టాలని చెప్పారు.సివిల్ సప్లైస్ శాఖలో కొత్త రేషన్ కార్డులు, ఆధార్ సీడింగ్, ఈ–కేవైసీ ప్రక్రియలను పూర్తి చేసి, దరఖాస్తులను 7 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖలో బస్తీ దవాఖానాలు, పీహెచ్‌సీలలో మందుల లభ్యత, వైద్యుల హాజరు నిర్ధారించాలని, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గృహ నిర్మాణ శాఖలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు, స్థల పరిశీలన వేగవంతం చేయాలని, మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను క్లియర్ చేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు.విద్యుత్ శాఖలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం నమోదు పూర్తి చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు సమయానికి నిర్వహించి విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలని సూచించారు. పోలీస్ శాఖలో శాంతిభద్రతల సమస్యలను పరిష్కరించడమే కాకుండా డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ప్రతి శాఖకు కేటాయించిన పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని, సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి ఝాన్సీ రాణి, తహసీల్దార్లు సీతారాం, రాములు, డిప్యూటీ కమిషనర్ శ్రీమతి జకియా సుల్తానా, ఎంఈఓలు మురళీకృష్ణ, మనోహర్, అసిస్టెంట్ సివిల్ సప్లైస్ ఆఫీసర్ సంధ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామచంద్రరావు నేతృత్వంలో బీజేపీలో చేరిన రోజారాణి వడ్లమూడి



నేరెడ్ మెట్ , మే 2: నేటి శుభోదయ.:తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కే . రామచంద్ర రావు నేతృత్వంలో ప్రముఖ వ్యాపార వ్యూహకర్త, వ్యాపారవేత్త రోజారాణి వడ్లమూడి భారతీయ జనతా పార్టీలో అధికారికంగా చేరారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సుమారు పద్దెనిమిది సంవత్సరాల అనుభవం కలిగిన రోజారాణి వడ్లమూడి మీడియా నిర్వహణ, వ్యాపార అభివృద్ధి, మానసిక మార్గదర్శకత్వ రంగాల్లో నైపుణ్యం సంపాదించారు. వివిధ రంగాల్లో సంపాదించిన అనుభవాన్ని సామాజిక సేవకు వినియోగించాలనే ఉద్దేశంతో బీజేపీలో చేరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా బాధ్యతాయుత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడం, మహిళా సాధికారతను ఆర్థిక స్వావలంబనతో అనుసంధానించడం, సహజ వనరుల సంరక్షణకు కట్టుబడి పనిచేయడం తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. ఈ అంశాల్లో పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు తనకు అనుసరణీయంగా అనిపించాయని చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలన, ఆత్మనిర్భర్ విధానాలు తనను ప్రభావితం చేశాయని తెలిపారు. పార్టీ వేదిక ద్వారా తన వ్యూహాత్మక దృష్టి, అనుభవాన్ని వినియోగించి సమాజానికి విలువ సృష్టించడం, ఉపాధి అవకాశాల పెంపు, తెలంగాణలో స్థిరమైన అభివృద్ధికి కృషి చేయడం తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి కి అంత్యక్రియలు నిర్వహించిన అన్నం శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ బ్యాక్ సైడ్ చెట్లల్లో గత నెల 24వ తారీఖు నాడు గుర్తుతెలియని 35 ఏళ్ల మగ వ్యక్తి పడిపోయి ఉండగా గమనించిన ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ సూపర్డెంట్ వైద్యశాలలో చేర్చి చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మరణించగా మార్చరీలో మృతదేహాన్ని భద్రపరిచారు. వైద్య సిబ్బంది ఈ సమాచారాన్ని టూటౌన్ పోలీస్ వారికి అందజేశారు. వైద్యశాల సిబ్బంది ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాథ శవంగా భావించిన వైద్యశాల సిబ్బంది పోలీసులు మృతదేహాన్ని అంత్యక్రియలు చేయుటకు అన్నం ఫౌండేషన్ కి లిఖితపూర్వకంగా పత్రాన్ని ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ మృతదేహాన్ని వైద్యశాల సిబ్బంది టూటౌన్ పోలీసుల సమక్షంలో మార్చురీ నుండి స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రములు చుట్టి పూలు చల్లి పూలదండ వేసి గౌరవించి మృతదేహాన్ని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్సై రామారావు, కానిస్టేబుల్ సుభాష్, అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. మృతుడి కుడి చేతి పై నాగమణి అమ్మ ఎల్లమ్మ అని పచ్చబొట్టు ఉన్నది, ఎడమ చేతి పై మానిన సన్నని కోసుకున్న ఘాట్లు ఉన్నవి.

## విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

ఉపాధిహామీ సిబ్బందిని హెచ్చరించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస విశ్వనాథ్



దేవీపట్నం, నేటి శుభోదయ :::గ్రామీణ సేవకుల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధిహామీ పథం జిల్లాలో సక్రమంగా నిర్వహించాలని, సిబ్బంది అలసత్వం వలన శ్రామికులు నష్టపోయిన, ఉపాధి పనులు కల్పించకపోయినా కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు ఏజెన్సీ ప్రాంతంలో పని కావాలని అడిగిన ప్రతి గిరిజనులకు ఉపాధిహామీ పని కల్పించాలని అలాగే లక్ష్యం మేరకు జిల్లాలో రోజుకు, 90 వేల పనిదినాలు పనికల్పించి ఉపాధిహామీ పథకం అమలుకు సిబ్బంది కృషి చేయాలని అన్నారు. శనివారం స్థానికంగా ఉన్న ఎం.జీ.ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన పీడీ శ్రీనివాస విశ్వనాథ్ పథకం విజయవంతంగా అమలు కోసం పలు సూచనలు చేసారు. సందర్భంగా పిడి శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి సహాయకులు గ్రామస్థాయి ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందురోజే గిరిజన శ్రామికులకు పనులకు రమ్మని సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలో కలెక్టర్ దినేష్ కుమార్ సుమారు 3 వేల పనులు మంజూరు చేసారని, వాటి విలువ 160 కోట్లని, ప్రతి గిరిజనుడకు సంవత్సరానికి 125 రోజులు పనికల్పించడని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా ప్రణాళికలు రూపొందించమని అన్నారు. ఉపాధిహామీ పనులలో జలధార పనులు అమలుకు ప్రాధాన్యత కల్పిస్తూ గిరిజన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరగడానికి సాగునీటి సంఘాల సహకారంతో కార్యాచరణ సిద్ధం చేసామన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాలకలువు చెరువు పనులు పీడీ తనిఖీ చేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సల్మాన్ రాజు, ఏపీఓ వీది లక్ష్మీ నారాయణ, టిపి మూడే కామేశ్వరావు, ఎఫ్ఏ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





## నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా



కొణిజర్ల, నేటి శుభోదయ ::: జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మే 4న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించటం జరుగుతుందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక కార్యవర్గ సభ్యులు కొట్టే రాజశేఖర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలోని ఎస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని భారీ స్థాయిలో జిల్లాలోని యువతీ యువకులకు ఉదయం తొమ్మిది గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయసు కలిగి టెన్త్ ఇంటర్ ఐటిఐ డిప్లమా డిగ్రీ ఇంజనీరింగ్ ఫార్మసీ పీజీ విద్యార్థులు యొక్క విద్యా అర్హతలను కలిగిన వారికి యువత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ మహత్తర కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. 80 కంపెనీల భాగస్వామ్యంతో 3.200 పైగా ఉద్యోగ అవకాశాలతో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మేళాలో సాఫ్ట్వేర్ బ్యాంకింగ్ ఐటీ ఫార్మా ఉత్పత్తులు మార్కెటింగ్ టెలికమ్యూనికేషన్ క్లస్టర్ కేర్ సెంటర్ లాజిస్టిక్స్ మొదలగు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఈ సువర్ణ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ మహత్తర ఈ మేళాను పెద్ద ఎత్తున నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే వారి జీవితాలలో వెలుగును నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క రాష్ట్రంలోని క్యాబినెట్ మంత్రులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో ఉన్నత అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రాజశేఖర్ తెలియజేశారు.

## కాంకేర్లో ఐఈడి పేలుడు - నలుగురు జవాన్లు మృతి

**– ఒకరికి తీవ్ర గాయాలు. ఆస్పత్రికి తరలింపు**




హైదరాబాద్, నేటి శుభోదయ ::: మావోయిస్టు రహిత రాష్ట్రంగా చత్తీస్గఢ్ ను ప్రకటించిన తర్వాత మొట్టమొదటి సంఘటన కాంకేర్ జిల్లాలో జరిగింది. కాంకేర్ జిల్లాలోని చోటే బేతియా పోలీస్ స్టేషన్ పరిధిలో కోరస్ కొండ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా శనివారం ఉదయం జిల్లా రిజర్వుడు గార్డ్స్ ( డిఆర్జి) జవాన్లు మందు పాత్రను గుర్తించి నిర్వీర్యం చేస్తుండగా పేలి ఇన్స్పెక్టర్ శుక్రాం బట్టి, కానిస్టేబుళ్లు కృష్ణ కొమర, సంజయ్ గద్పాలే, అక్కడికక్కడే మృతి చెందారు. పరమానంద్ కొమ్ర అనే కానిస్టేబుల్ కు తీవ్ర గాయలవడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో కానిస్టేబుల్



పరమానంద్ కొమ్ర చికిత్స పొందుతూ మృతి చెందాడు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ లో భాగంగా భద్రత దళాలు గాలింపు చర్యలు చేపడుతుండగా ఈ దుర్ఘటన జరగటం శోచనీయమని డిఐజి సుందర్ రాజ్ పి పేర్కొన్నారు. ఈ సంఘటన పోలీసులు అనంతరం విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

## క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం- వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్



వికారాబాద్ మే 02 నేటి శుభోదయ :క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా వైద్య సిబ్బంది కృషి చేస్తున్నట్లు వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ తెలిపారు. టీబీ ముక్త అభియాన్లో భాగంగా 100 రోజుల కార్యక్రమంలో కుల్కచర్ల మండలంలోని ఇప్పాయపల్లి, పుట్టపాడు గ్రామాల్లో ఉచిత టిబి నిర్ధారణ శిబిరాలు నిర్వహించారు. దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్న 210 మందికి ఛాతీ ఎక్స్రే పరీక్షలు నిర్వహించగా, 18 మందిని అనుమానితులుగా గుర్తించి టిబి నిర్ధారణ పరీక్షలకు పంపించారు.టిబి వ్యాధి ఉన్నవారు భయపడాల్సిన అవసరం లేదని, సమయానికి చికిత్సతో పాటు మంచి పోషకాహారం తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ప్రతి టిబి రోగికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నెలకు రూ.1000 పౌష్టికాహారం కోసం నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేయడంతో పాటు అవసరమైన మందులు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ గోపాల్, టిబి హెల్త్ విజిటర్ రాజు నాయక్, ఆశా వర్కర్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలను మోసం చేస్తే సహించేది లేదు : పోటు కళావతి



వైరా, నేటి శుభోదయ ::: ఎన్నికల ముందు అనేక మహిళలకు వాగ్దానాలు చేసి అధికారులకు వచ్చిన ప్రభుత్వ పాలకులు మోసం చేస్తే సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర మహిళా సమైక్య అధ్యక్షులు పోటు కళావతి, జిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఏపూరి లతా దేవి లు ప్రభుత్వాలను హెచ్చరించారు. శనివారం వైరా మండలం యమాల సువార్త జరిగిన మహిళా సమాఖ్య సమావేశంలో వారు అరులైన మహిళలకు పిన్షన్, ఉపాధి అవకాశాలు కల్పన కోసం మహి ళాలు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. మే 16వ తారీకు వైరా అమ్మవారి కళ్యాణ మండపంలో జరిగే తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ఖమ్మం జిల్లా 22వ మహాసభలు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, సిపిఐ మండల కార్యదర్శి యమాల గోపాలరావు, గుడిమల్ల కాంతమ్మ, గంజిన పోయిన రేణుక, గోరెట్ల అన్నమ్మ, గుడిమల్ల దేవకరణ, శ్రీలత, గోరంట్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడి గ్రామ శాఖ ఎన్నిక

కొణిజర్ల, నేటి శుభోదయ ::: గొల్లపూడి మహిళా సమాఖ్య నూతన కమిటీని నియమించింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం గొల్లపూడి గ్రామ శాఖగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా యామాల సువార్త, సెక్రటరీగా గంజిని పోయిన రేణుక, ఉపాధ్యక్షులుగా గుడిమళ్ల దేవకరణ, మరో ఉపాధ్యక్షులుగా గొర్రె ముచ్చు మమత, సహాయ కార్యదర్శిగా గోరింట్ల సుశీల, కోశాధికారిగా యామాల శ్రీలత, గౌరవ అధ్యక్షులుగా గోరింట్ల అన్నమ్మ లను కమిటీ గా ఎన్నుకోవడం జరిగింది.

## సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపెల్లి జిల్లా ముందంజ

**ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావులి మే 6న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలిం. రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి ఆసుపత్రి. రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టాలి.బందంపల్లి స్వరూప గార్డెన్స్లో నిర్వహించిన పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**





మంథని /పెద్దపల్లి, మే - 02, నేటిశుభోదయ :సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో పెద్దపెల్లి జిల్లా ముందంజలో ఉందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు తెలిపారు.పెద్దపల్లి మండలంలోని బందంపల్లి స్వరూప గార్డెన్స్లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రామ్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో పూర్తి స్థాయిలో అమలవుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచి 4 అవార్డులు సాధించిందని, ఓపీ సంఖ్య 280 నుండి 900కు, ప్రసవాలు 40 నుండి 250కు పెరిగినట్లు పేర్కొన్నారు. కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఎంఆర్ స్కాన్, సీటీ స్కాన్ సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సేవలు ఉచితంగా అందిస్తున్నామని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చయ్యే చికిత్సను ఇక్కడ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాల ప్రజలు కూడా పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్నారని చెప్పారు. నవజాత శిశు సంరక్షణ కేంద్రం, డయాలసిస్, కార్డియాలజీ, 2డి ఎకో వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, వడ్డీరహిత రుణాలు, వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి కోతలు లేకుండా 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టాలని, వరి, మొక్కజొన్నలతో పాటు ఇతర పంటలను కూడా పండించాలని సూచించారు. మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం రైతులకు మద్దతు ఇస్తోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు.ప్రజల నుండి ఫీడ్బ్యాక్ సేకరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు.మే 6న వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు, సుమారు 100 కంపెనీలు పాల్గొని 2 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు ఈ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలుపై ఎలాంటి అపోహలు అవసరం లేదని, ప్రస్తుతం కొనుగోలు వేగవంతంగా జరుగుతోందని తెలిపారు. వేడి తీవ్రత కారణంగా హమాలి సమస్యలు ఉన్నప్పటికీ రైతులు సహకరించాలని, నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు.డీజిల్, పెట్రోల్ కొరతపై వస్తున్న వదంతులు అసత్యమని, జిల్లాలో తగినంత నిల్వలు ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజూ స్టాక్లను పర్యవేక్షిస్తూ, ప్రతి పెట్రోల్ బంక్పై నిఘా ఉంచినట్లు చెప్పారు. ప్రజలు అవసరానికి సరిపడా మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నానయ్య గౌడ్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా రెడ్డి, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో మరణించిన హోంగార్డ్

### సురేష్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎస్పీ రోహిత్ రాజు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ కు శనివారం ఉదయం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో వైద్యులు ప్రథమ చికిత్స అందిస్తుండగానే సురేష్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అమృత హాస్పిటల్ లో ఉన్న హోంగార్డ్ ఆఫీసర్ సురేష్ భౌతిక కాయానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నివాళులర్పించారు.ఎల్లప్పుడూ చురుకుగా విదులు నిర్వర్తించే సురేష్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం పట్ల ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,తదుపరి కార్యక్రమాలను దగ్గరుండి చూసుకోవాలని అధికారులకు సూచించారు.

## సాంప్రదాయాలపై అటవీశాఖ హెచ్చరికపై ప్రశ్నలు స్పష్టత కోరిన మానవ హక్కుల కమిటీ

**జిల్లా హెచ్ ఆర్ సి అధ్యక్షుడు**
**సయ్యద్ షా మహమ్మద్ హుస్సేన్**



వికారాబాద్ మే 02 నేటి శుభోదయ: కుల్కచర్ల మండలంలోని ముజాహిద్పూర్ గ్రామంలో అటవీశాఖ పేరుతో జారీ చేసిన హెచ్చరికపై మానవ హక్కుల కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పూర్వీకుల నుండి కొనసాగుతున్న గ్రామీణ సంప్రదాయాలకు విలువ ఇవ్వకుండా అధికారులు ప్రజల మనోభావాలతో ఆటలాడుకుంటున్నారని జిల్లా మానవ హక్కుల కమిటీ అధ్యక్షుడు సయ్యద్ షా మొహమ్మద్ హుస్సెని విమర్శించారు.గ్రామాల్లో శుభకార్యాలు, పూజల కోసం నీలగిరి చెట్ల చిన్న కొమ్మలను వినియోగించడం సాంప్రదాయంగా కొనసాగుతున్న విషయం అని పేర్కొన్నారు. అయితే దీనిని అక్రమంగా పేర్కొంటూ రూ.10,000 జరిమానా, మూడు నెలల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించడం ప్రజలను భయపెట్టే చర్యగా అభివర్ణించారు. శిక్ష విధించే అధికారం కోర్టులకు మాత్రమే ఉంటుందని, గ్రామపంచాయతీ ద్వారా ఇలాంటి హెచ్చరికలు ఇవ్వడం చట్టబద్ధం కాదని తెలిపారు.ప్రస్తుతం అటవీ భూమిగా పేర్కొంటున్న ప్రాంతం ఒకప్పుడు ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన భూమి అని సమాచారం ఉందని పేర్కొన్నారు. ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్ 1927 ప్రకారం ఈ భూమిని ఎవరి అనుమతితో, ఏ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా రిజర్వ్ ఫారెస్ట్గా ప్రకటించారో వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థుల హక్కుల పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ జరిగిందా అనే విషయాలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో పందిరి వేయడం కేవలం సంప్రదాయం మాత్రమే కాకుండా కొన్ని కుటుంబాలకు బాధ్యతగా కొనసాగుతున్న వ్యవస్థ అని తెలిపారు. పందిరి వేసిన తర్వాత శుభకార్యం నిర్వహించిన వారు బహుమతి ఇవ్వడం గ్రామీణ జీవన విధానంలో భాగమని చెప్పారు. కేసుల భయం కల్పిస్తే ఇకపై పందిరి వేయడానికి ఎవరూ ముందుకు రారని ఆందోళన వ్యక్తం చేశారు. చెట్లను పూర్తిగా నరికివేయడం తప్పేనని, దీనికి తాము కూడా వ్యతిరేకమేనని స్పష్టం చేశారు. అయితే సంప్రదాయ అవసరాల కోసం చిన్న కొమ్మలు తీసుకోవడాన్ని పూర్తిగా నిషేధించడం అనవసర పరిమితి అని అభిప్రాయపడ్డారు. పూర్తి నిషేధం విధించడం బదులు అటవీశాఖ వాచర్ను నియమించి వారి సమక్షంలో గ్రామస్తులు పరిమితంగా కొమ్మలు తీసుకునే విధంగా అనుమతులు కల్పించాలని సూచించారు.ఈ విషయంపై తక్షణ స్పష్టత ఇవ్వకపోతే సమాచార హక్కు చట్టం ద్వారా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**: ఎస్పీ రోహిత్ రాజు**

**– పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బిఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది**




కొత్తగూడెం, నేటి శుభోదయ :ఆదివారం జరగబోయే నీట్-2026 ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బిఎన్ ఎస్ ఎస్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని మొత్తం 03 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని,పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు.సింగరేణి ఉమెన్స్ కళాశాల (కొత్తగూడెం),రామచంద్ర డిగ్రీ కళాశాల (లక్ష్మీదేవిపల్లి),సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాల లలోని పరీక్షా కేంద్రాల్లో జరగబోయే ఈ పరీక్షకు జిల్లా నుండి 1048 అభ్యర్థులు హాజరు కానున్నట్లు వెల్లడించారు.పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. సభలు, సమావేశాలు, ర్యాలీ లు,ధర్నాలు నిషేధం. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఏనుమాముల మార్కెట్లో సీసీ కెమెరాలను ప్రారంభించిన

**: మంత్రి సురేఖ,ఎమ్మెల్యే, కలెక్టర్,**

**-రైతుల ఉత్పత్తుల రక్షణ కోసం సిసి నిఘా ఏర్పాటు**



వరంగల్ ప్రతినిధి, మే 02 (నేటి శుభోదయ):వరంగల్ నగరంలోని ఎనమామల వ్యవసాయ మార్కెట్ ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ గా ప్రఖ్యాతి పొందింది. మిర్చి, పత్తి యార్డు వంటి ఉత్పత్తుల ఆధారంగా ఈ మార్కెట్ విభజించి ఉంది. ఈ మార్కెట్ 117 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ మార్కెట్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నిర్వహిస్తుంది.ఇందులో భాగంగా వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మార్కెట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను రాష్ట్ర కొండా సురేఖ శనివారం అధికారికంగా ప్రారంభించారు.మంత్రితో పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ సత్య శారద కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ..మార్కెట్కు వచ్చే రైతుల ఉత్పత్తుల రక్షణ కోసం, అక్రమాలను అరికట్టేందుకు ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.మార్కెట్ యార్డులోని ప్రతి మూలను కవర్ చేసేలా అత్యాధునిక కెమెరాలను అమర్చారు.వీటిని కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. తూకాల్లో మోసాలు జరగకుండా,దొంగతనాలను అరికట్టేందుకు,ఈ డిజిటల్ నిఘా ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సురేఖ తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..మార్కెట్ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.రైతుల



భరోసా కోసం టెక్నాలజీని వాడుకోవడం శుభపరిణామమని కొనియాడారు.ఈ నేపథ్యంలో కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ,భద్రతతో పాటు మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఒ ఇండస్ట్రీకి చెందినది) అధ్యక్షుడుగా బొమ్మినేని రవీందర్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి, ఆర్ మల్లేశం, తహశీల్దార్ శ్రీకాంత్, సీఐ జి సురేష్, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిలువేరు శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు,సౌరం చిన్నయ్య, ఈర్ల రాజేందర్,కె,కుమార్ ఎం.స్టాలిన్,, కె.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, జి.సంతోష్, లింగస్వామి, భాషా కాంగ్రెస్ నాయకులు పి.రాధాకృష్ణ పి.శంకర్,కుంభంపాటి శివ, మరియు వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక




వికారాబాద్ మే 02 నేటి శుభోదయ :వికారాబాద్ నియోజకవర్గ స్థాయి 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. సమావేశానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి సుదీర్, మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, వికారాబాద్ మరియు మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు చాపల శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి ఫలాలు అందించాలనే లక్ష్యంతో 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికను ప్రారంభించిందని తెలిపారు. ప్రజల సమస్యలను స్థానికంగా తెలుసుకుని త్వరితంగా పరిష్కరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.గత ప్రభుత్వ కాలంలో అభివృద్ధి కంటే ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. గత పదేళ్లలో వికారాబాద్ నియోజకవర్గంలో కొత్త రోడ్లు వేయలేదని, ఉన్న రోడ్లను కూడా మరమ్మతు చేయలేదని పేర్కొన్నారు. తాను గత రెండున్నర సంవత్సరాల్లో 600 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి 50 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు చెప్పారు.గత పాలనలో భారీ అప్పులు చేసి రాష్ట్రాన్ని వెనక్కి నెట్టారని విమర్శిస్తూ, నెలకు వేల కోట్ల రూపాయలు వడ్డీ చెల్లించే పరిస్థితి ఉందన్నారు. అయినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం అప్పులు తీర్చుతూ ఎన్నికల హామీలను అమలు చేస్తోందని తెలిపారు.మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా పేదల ఇళ్లకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. రైతులకు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతున్నాయని వివరించారు.ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించబడినట్లు తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల ఆహార భత్యాలు పెంచినట్లు, త్వరలో కుటుంబ జీవ బీమా పథకం ప్రారంభించనున్నట్లు చెప్పారు. పాఠశాల పిల్లలకు అల్పాహారం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు ప్రకటించారు.భూ సమస్యల పరిష్కారం కోసం భూ సర్వే చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తామని స్పష్టం చేశారు. వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు.నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో సమగ్ర పాఠశాల ఏర్పాటు జరుగుతోందని, వైద్య కళాశాల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రతి మండలంలో ఒక ప్రజా పాఠశాల ఏర్పాటు లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ప్రజాప్రతినిధులకు సూచిస్తూ, రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీలన్నింటిని అమలు చేస్తూ ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎంపీ వద్దిరాజు తన సోదరులతో కలిసి స్వర్గస్తులైన తల్లిదండ్రులకు ఘన నివాళులు



మహబూబాబాద్, నేటి శుభోదయ ::: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన చిన్నమ్మ, సోదరులు, కుటుంబ సభ్యులు,బంధువులతో కలిసి స్వర్గస్తులైన తల్లిదండ్రులు నారాయణ-వెంకటనర్సమ్మలకు ఘనంగా నివాళు లర్పించారు.

వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్,వద్దిరాజు రవిచంద్ర, వద్దిరాజు వెంకటేశ్వర్లు తమ మాతృమూర్తి వెంకటనర్సమ్మ 12వ వర్ధంతి (తద్దినం,ఆబ్దికం) సందర్భంగా శనివారం స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో పూజ చేసి పిండ ప్రదానం చేశారు.ఆ తర్వాత వారు తల్లిదండ్రులు నారాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం రూపొందించిన స్మృతి వనం సందర్శించి కుటుంబ సభ్యులు,బంధువులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు.నారాయణ-వెంకటనర్సమ్మ చిత్రపటాలకు వద్దిరాజు కమలమ్మ, కిషన్-శశిరేఖ, దేవేందర్ ఇందిర, రవిచంద్ర, వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి,మోహన్-వాసవి, వెంకటేశ్వర్లు, సంగిశెట్టి శంకర్, సంగిశెట్టి ప్రభాకర్, సంగిశెట్టి లక్ష్మీ నారాయణ, సంగిశెట్టి రాంమూర్తి-పద్మలు పూలదండలు వేసి,పూలుజల్లి,కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళు లర్పించారు.అలాగే,వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నిఖిల్ చంద్ర,వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు గిరినందన్,వద్దిరాజు శ్రీనివాస్ (గడ్డి) తదితరులు నారాయణ -వెంకటనర్సమ్మల చిత్రపటాలకు



పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వద్దిరాజు సోదరులు సుమారు 60 మంది బ్రాహ్మణులకు నిత్యావసరాలతో పాటు కొంత పారితోషికాన్ని అందజేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.తమ మాతృమూర్తి వెంకటనర్సమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కుమారులు ఏర్పాటు చేసిన అన్నదానానికి సుమారు 600 మంది హాజరయ్యారు.

## కామ్రేడ్ ముత్యాల సత్యవతి ఆశయ సాధనకు కృషి చేద్దాం

### సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



భద్రాచలం, నేటి శుభోదయ ::: సిపిఎం పార్టీ సీనియర్ సభ్యురాలు, ఐద్వా నాయకులు అమరజీవి కామ్రేడ్ ముత్యాల సత్యవతి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. కామ్రేడ్ ముత్యాల సత్యవతి తొమ్మిదవ వర్ధంతి సభ వార్డు కన్వీనర్ కనక శ్రీ అధ్యక్షతన శనివారం జరిగింది. సత్యవతి చిత్రపటానికి సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, 20వ వార్డు మెంబర్ ఇరప అనసూయ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వామి మాట్లాడుతూ సత్యవతి కడవరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎం జెండాను భుజాన మోసారని అన్నారు. ఆమె పార్టీ కార్యక్రమాలలోనూ, ఐద్వా కార్యక్రమాలలోనూ చివరి వరకు చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై కృషి చేశారని అన్నారు. నేడు దేశంలో, రాష్ట్రంలో పాలకులు మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి తమ రాజకీయ ప్రయోజనాలను కాపాడుకుంటున్నారని విమర్శించారు. రానున్న కాలంలో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పనిచేయడం ద్వారానే కామ్రేడ్ సత్యవతి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళగలుగుతామని అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు బిబిజి తిలక్ మాట్లాడుతూ సత్యవతి పార్టీ కార్యకర్తలతో, ప్రజలతో ప్రేమతో మెలిగేవారని కష్టసుఖాలలో పాలుపంచుకునే వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శులు కాకా రమణ, సీనియర్ నాయకులు ఎన్ వి ఎస్ నారాయణ, బేగం, పార్టీ సభ్యులు చోటిమా,రాధ,నాగలక్ష్మి, మంగమ్మ, దేవి,రుక్మిణి హైమావతి, లక్ష్మీనారాయణ, కుటుంబ సభ్యులు భవాని శారద పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్ర కమిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

### కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి, సుధాకర్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి,మే 02,(నేటి శుభోదయ) :సబ్బండ వర్గాల బహుజన బిడ్డగా, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ మలి దశ తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ అయ్యారని రాబోయే తరాలకు స్ఫూర్తిని ఇస్తుందని కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి సుధాకర్ రెడ్డిలు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్ గోకుల్ నగర్ లో కార్పొరేషన్ నిధుల నుండి రూ" 5 లక్షల వ్యయంతో చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ నల్ల స్వరూపారాణి సుధాకర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రజక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పారుపల్లి రవికుమార్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ విచ్చేసి కమిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అత్యంత వెనుకబాటులో ఉన్న వర్గాల కోసం ఈ కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరుగుతుందని ఇక్కడ ఉండే యువత మహిళలు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు పుస్తక పఠనం సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకొని రజకుల చైతన్యం అభివృద్ధి కోసం ఈ కమ్యూనిటీ హాల్ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు లింగయ్య, కుమార్, కుమారస్వామి, పరమేశ్వర్, రామాంజనేయులు,సుజాత, స్వప్న ,అనిత, కనకరాజు, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల భాస్కరరావు కుటుంబానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శ



హైదరాబాద్, ఏలూరు, నేటి శుభోదయ ::: అనారోగ్యంతో హైదరాబాద్ లో చికిత్స పొందుతూ ఏప్రిల్ 22న మృతి చెందిన మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు దశ దిన కర్మ (పెద్ద కర్మ) కార్యక్రమం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరై నాదెండ్ల భాస్కరరావుకు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం ఉదయం జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ కి వెళ్ళిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భాస్కరరావు చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం నాదెండ్ల భాస్కరరావు కుమారుడు, ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ని, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

: ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు
- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా ..రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ లో భాగంగా శనివారం సత్తుపల్లి లోని ఎమ్.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్నారు.సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రతి సంబంధిత శాఖాధికారి కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ స్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమ సభల్లో ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం రాబోయే పథకాల అమలుకు ప్రణాళికలు రూపొందించారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, వికలాంగ విద్యార్థులకు వాహనాలు తదితర కొత్త పథకాల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డులు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే మంజూరు చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమీపంలోకి తీసుకువచ్చే ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అయ్యి, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయని,ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించాయని తెలిపారు. నిజమైన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు అందుతాయని మరెన్నో పథకాలు త్వరలో పేద ప్రజలకు అందుతాయని దీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ అన్ని శాఖ ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురావద్దని, ప్రభుత్వ అభివృద్ధిలో మీ అందరి సహకారం ఉండాలని స్థానిక ఎమ్మెల్యేగా నా పూర్తి సహాయ సహకారాలు మీ అందరికీ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రయానాబేగం, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్లు ఆనంద్ బాబు, నీరజ, కౌన్సిలర్స్, పంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, సమగ్ర వైద్య సేవలను అందించడమేనని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ

నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్నిరకాల వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నాం జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య సేవలు అందించే దిశగా ఆధునిక వైద్య సదుపాయాలను అందజేస్తున్నాం అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలందించేందుకు ట్రామా, ఎమర్జెన్సీ సేవలను మరింత బలోపేతం చేస్తున్నాంబి . మహిళల సాధికారతకు ప్రభుత్వం





ప్రాధాన్యం. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం. వడ్డీ లేని రుణాల ను అందజేస్తున్నాం . మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులను కేటాయిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు . ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నాం. అందోల్ లో త్వరలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు . అందోల్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషన్ హబ్‌గా) అభివృద్ధి . 200 కోట్ల రూపాయలతో సింగుర్ లైన్ పనులను ప్రారంభించాం . ఆందోల్ నియోజకవర్గం లో నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి. నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం అందోల్ - జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య మరియు సమగ్ర వైద్య సేవలను అందించడమేనని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య సేవలు అందించే దిశగా ఆధునిక వైద్య సదుపాయాలను విస్తరిస్తున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన సేవలందించేందుకు ట్రామా మరియు ఎమర్జెన్సీ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. గతంలో పావలా వడ్డీ పథకం, అనంతరం వడ్డీ లేని రుణాల పథకాన్ని అమలు చేసినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు వంటి వనరులను కేటాయిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు అందిస్తున్నామని వివరించారు. ప్రతి పాఠశాల, కళాశాలలో ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు పౌష్టికాహారం మరియు అవసరమైన అన్ని సౌకర్యాలను అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందోల్ ప్రాంతంలో త్వరలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అందోల్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా (ఎడ్యుకేషన్ హబ్‌గా) అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. అలాగే సింగూర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. 200 కోట్ల రూపాయలతో సింగూర్ లైన్ పనులు మొదలయ్యాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికార్నీలు, ప్రజలు పాల్గొన్నారు.



## వికారాబాద్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం పరిశీలన

### పరిశీలించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ మే 02 నేటి శుభోదయ: మార్క్ఫెడ్ మరియు జిల్లా సహకార మార్కెటింగ్ సమాఖ్య ఆధ్వర్యంలో వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే తమ మొక్కజొన్నను విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం క్వింటాలకు 2,400 రూపాయల మద్దతు ధర అమలులో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, మార్క్ఫెడ్ జిల్లా నిర్వాహకురాలు రేఖ, జిల్లా సహకార మార్కెటింగ్ సమాఖ్య నిర్వాహకుడు సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో దారుణం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహణ పై సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన లేకపోవడం తో రోజు రోజుకు దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళితే... ఖమ్మం నగరంలో గల బాలాజీ నగర్ లో గల ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో సర్జరీ కోసం చేరిన సక్కుబాయమ్మ అనే మహిళా . ఆమెకు శుక్రవారం సాయంత్రం వెన్నుపూసకు ఆపరేషన్ చేసి ఐసియులో ఉంచిన వైద్యులు. శనివారం ఉదయం సదరు మహిళకు కడుపులో నొప్పి వస్తుంది ఐసీయూలో కాంపౌండర్ కు తెలియపరిచింది. కాంపౌండర్ సక్కుబాయమ్మ కు ఇంజిక్షన్ చేసిన కొద్దీ నిమిషాల్లో ఆమే మృతి చెందారు. ఉదయం 11 గంటల సమయంలో ఘటన జరగ్గా సక్కుబాయమ్మ బంధువులు డాక్టర్ ఎక్కడ అని కాంపౌండర్ నిలిదిశారు. మీ డాక్టర్ ఎక్కడ అని కాంపౌండర్ నిలదీయడంతో 2. 45 గంటల ప్రాంతంలో మూడో ఫ్లోర్ కొచ్చిన డాక్టర్ ఎలా చనిపోయిందని డాక్టర్ని బంధువులు అడగ్గా శరీరం అన్నాక గుండెపోటు రావడం కామన్ అలానే చనిపోయిందంటూ వింత సమాధాన చెప్పాడు. మీరు డాక్టర్ లే ఉండి ఇంత నిర్లక్ష్యంగా సమాధానం చెప్పటం ఎంతవరకు సబవని బంధువులు డాక్టర్ ని అడిగారు. మీకు అవసరమైతే అటాప్స్ చేయించుకొమని తన రూమ్ లోకి వెళ్లిపోయాడు.దింతో సదర ఆసుపత్రి వైద్యుడు మా హాస్పిటల్ లో పేషెంట్ తాలూకా సంబంధించిన వాళ్ళు న్యూసెన్స్ చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఖమ్మం చెందిన ముగ్గురు ఎస్సైలు, ఓ ఏఎస్ఐ, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్, నలుగురు కానిస్టేబుళ్లు ఆసుపత్రికి చేరుకున్నారు. నేరుగా పోలీసులు డాక్టర్ ఛాంబర్ లోకి వెళ్లి వారి సూచనల మేరకు మూడు ఫ్లోర్ లో చనిపోయి ఉన్న సక్కుబాయమ్మ మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. సక్కుబాయమ్మ బంధువులు మృతదేహాన్ని ఎక్కడ తీసుకెళ్తున్నారని పోలీసులు అడగ్గా ఎలాంటి సమాచారం బంధువులకు తెలుపకుండా బాడీని అంబులెన్స్ ఎక్కించి ప్రభుత్వ ఆసుపత్రి మార్చరికి తరలించారు.అసల ఈ ఎపిసోడ్ మొత్తంలో మృతురాలు బంధువులు ఎక్కడ న్యూసెన్స్ చేసినట్టు దాఖలాలు కూడా లేవు.మొత్తం ఘటనలో పోలీసులు నేరుగా ఆస్పత్రికి రావడం డాక్టర్ చెప్పిన విషయం విని, మృతురాలి బందువులతో ఒక్క మాటకూడా మాట్లాడకుండా నేరుగా మూడో ఫ్లోర్ లోకి వెళ్లి సక్కుబాయమ్మ మృతదేహాన్ని తీసుకొని కిందికి తీసుకొచ్చి అంబులెన్సులో ఎక్కించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం వింతగా ఉంది. ఈ సంఘటన పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని మృతిని బంధువులు కోరారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 02 నేటి శుభోదయ :జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శనివారం సందర్శించారు.సాధారణ తనిఖీలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు.ఈవీఎం గోడౌన్ సీళ్లను,పోలీసు బందోబస్తును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం సిబ్బంది,అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ తదితరులు ఉన్నారు.

# ఉగాది డైరీ అవిష్కరించిన మంత్రి సురేఖ



వరంగల్ ప్రతినిధి,మే 02,(నేటి శుభోదయం): టీయూడబ్ల్యూజే (ఐజేయు) వరంగల్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తోలి సారిగా రూపొందించిన ఉగాది పరాభవనామ 2026 సంవత్సరం డైరీని శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ, అటవీ పర్యావరణ శాఖ కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ తెలుగు సంవత్సర డైరీ ని వరంగల్ ఐజేయు యూనియన్ డైరీని రూపొందించడం అభినందనీయమన్నారు. వరంగల్ యూనియన్ కమిటీనీ మంత్రి అభినందించారు..ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే ఐజేయు వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాశీ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# సుధాకర్ కు నివాళులర్పించిన నాయకులు

**- ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ అనుచరుడు వీరన్న**



కారేపల్లి, నేటి శుభోదయ :మండల పరిధిలోని అప్పయగూడెం గ్రామానికి చెందిన వట్టం సుధాకర్ ఇటీవల మృతి చెందారు.శనివారం దశ దిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ ఆదేశాల మేరకు మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న కొంత అర్థక సహాయాన్ని ఆ గ్రామ పెద్ద ఈసం విష్ణు చేతుల మీదుగా మృతుని భార్య మంగా చేతికి అందచేయడం జరిగింది. ఈ సంధర్భంగా వీరన్న మాట్లాడుతూ పేద కుటుంబానికి అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉండాలని అన్నారు.జర్నలిస్టుగా,రాజకీయంగా ఉన్న నా వంతు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. నేను ఈ మండలంలో పుట్టినందుకు గర్వంగా ఉందని, పేదలకు సహాయం చేయడంలో సంతృప్తి ఉంటుందన్నారు. ఈసూర్యం, రామ్మూర్తి,రామరావు, నాగేంద్రబాబు,వాంకుడోత్ విజయ్, భూక్యా రాంకీ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మహా సమ్మేళనని విజయవంతం చేయండి

**:కమిటీ సభ్యుల తీర్మాన**



రాజేంద్రనగర్,మే03(నేటి శుభోదయ):హిందూ మహా సమ్మేళనం--ముందస్తు సమావేశం విజయవంతం రాబోయే హిందూ మహా సమ్మేళనానికి సంబంధించిన ముందస్తు సమావేశం శివరాంపల్లి శిశు మందిర్ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించబడిందన్నారు. ఈ సమావేశంలో ధర్మ పరిరక్షణతో పాటు సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించే అంశాలపై ప్రధానంగా చర్చ జరిగిందన్నారు.సమాజ పెద్దలు,యువత,స్థానిక ప్రతినిధులు,కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొని,ప్రధాన కార్యక్రమాన్ని ఘనంగా,క్రమబద్ధంగా నిర్వహించేందుకు తమ విలువైన సూచనలు అందించారు. ఐక్యత,సాంస్కృతిక విలువలు,సామూహిక బాధ్యతల ప్రాముఖ్యతను స్పష్టంగా ప్రస్తావించారు.ఈ కార్యక్రమం పూర్తిగా సామాజిక సమరసత,సమాజ శ్రేయస్సు కోసమే నిర్వహించబడుతోందని,దీనికి ఎలాంటి రాజకీయ సంబంధం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు.సమావేశం ముగింపులో "ధర్మమే మన శ్వాస--ఐక్యతే మన బలం" అనే సందేశంతో పాటు యువత ముందుకు వచ్చి సమ్మేళనంలో చురుకుగా పాల్గొని సంప్రదాయాల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎస్.చంద్ర రెడ్డి,కమిటీ సభ్యులు,శివరాంపల్లి పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన శ్రీ బీరప్ప కామారతి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**విజయవంతం చేసిన, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**

**శ్రీ బీరప్ప కామారతి దివ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి**

**కురుమ సంఘం నాయకులు**



గజ్వేల్ నియోజకవర్గం, 02 మే 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : కుకునూరు పల్లి మండల కేంద్రంలో కురుమ సంఘం అధ్యక్షులు మల్లయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు అయ్యాలం శివ, కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవ వేడుకలను గత వారం రోజులుగా ఘనంగా కన్నుల పండుగగా జరిపి, శనివారం రోజు ముగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ బీరప్ప కామారతి కళ్యాణ మహోత్స వేడుకలను విజయవంతం చేసిన కురుమ కుల సంఘ సభ్యులకు, నాయకులకు, గ్రామ పెద్దలకు, సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వివిధ రాజకీయ ప్రముఖులు శ్రీ బీరప్ప కామరతి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వారందరికీ కురుమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆ బీరప్ప కామారతి దివ్య ఆశీస్సులతో సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండలని, అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి లో రోజుల ప్రజా పాలన సమావేశం



మల్కాజ్గిరి,మే 3(నేటి శుభోదయ):రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా శనివారం ఆనంద్ బాగ్ చౌరస్తాలోని బృందావన్ గార్డెన్స్ లో మల్కాజ్గిరి నియోజకవర్గం ప్రజాపాలన కార్యక్రమానికి మల్కాజిగిరి కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ బీ కె శ్రీనివాస్,సీనియర్ నాయకులు గుండా నిరంజన్,సానధీ శంకర్,పిట్ల శ్రీనివాస్,సురేష్ సింగ్,రవీంద్ర రెడ్డి,గౌసుదిన్,ఫరీద్,ఫరూక్,మోమిన్ భాష,హైమద్,ముబషురుదిన్,డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్,వినోద్ యాదవ్,పిట్ల నాగరాజ్,యూసఫ్,శ్రీకాంత్ ముదిరాజ్,యూసుఫ్,మహిళా అధ్యక్షులు ఆశ,యూత్ అధ్యక్షులు జీడి చరణ్జిత్ గౌడ్,కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన - ప్రతి వినతికి న్యాయం చేస్తాం

**: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి - ప్రతి సోమవారం ఇళ్ల నిర్మాణానికి నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ**

**- భూమి సమస్యలకు 2 నెలల్లో పూర్తి పరిష్కారం**

**- నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**



ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రజల వద్దకే పాలన అందించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం చేపట్టామని, ఇక్కడ ప్రజలు ఇచ్చిన ప్రతి వినతికి న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బోదులబండ క్లస్టర్‌లో 12 గ్రామాలు ఉన్నాయని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా గత 2.4 సంవత్సరాలలో రేవంత్ రెడ్డి నాయకత్వం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు ప్రారంభించామని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఇళ్లులు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఇళ్ల నిర్మాణానికి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని తెలిపారు.విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వ పనితీరు వల్లే ప్రతి ఎన్నికల్లో ప్రజలు అధిక మెజారిటీతో గెలిపిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఇది 5వ ప్రజాదర్బార్ సమావేశమని, ప్రతి సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులే అధికంగా వస్తున్నాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకపోవడం వల్లే ఇందిరమ్మ ఇళ్లకు ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని, తమ ప్రభుత్వం ఇళ్లు ఇవ్వడమే కాకుండా ప్రతి సోమవారం నిధులు విడుదల చేయడంతో ప్రజల్లో నమ్మకం పెరిగిందని తెలిపారు. మే నెలాఖరులో రెండవ దశ ఇందిరమ్మ ఇళు మంజూరు చేస్తామని తెలిపారు.పార్టీలకు అతీతంగా ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, మూడవ, నాలుగవ దశల్లో కూడా ఇళ్లు మంజూరు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. భూమి సమస్యలపై ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొంటూ, గత ప్రభుత్వ ధరణి విధానం వల్ల అనేక సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. రాబోయే 2 నెలల్లో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. భూ భారతి ద్వారా అనేక సమస్యలు ఇప్పటికే పరిష్కరించామని, మిగిలిన వాటిని త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తులను కూడా



పరిష్కరిస్తామని, ప్రభుత్వ భూములను సాదాబైనామా ద్వారా ఆక్రమించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈ రోజు ప్రతిష్మాత్మకంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, నేలకొండపల్లి మండలంలో ఇది రెండో క్లస్టర్ కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. అందిన ప్రతి వినతిని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మంత్రి సూచనల మేరకు కొన్ని సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తామని, కొన్ని వినతులను 7 రోజుల్లో, మరికొన్నింటిని 3 నెలల్లో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి వినతిని పారదర్శకంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ గృహ లబ్ధిదారురాలు పి. శోభ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమకు ఇల్లు లభించిందని, తమకు స్వంత ఇల్లు ఉంటుందని ఎప్పుడూ ఊహించలేదని తెలిపారు. ఈ రోజు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. తమకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కూడా లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధగ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అందరి భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి కలెక్టర్ ఇలా త్రిపాఠి

**విజయవంతమైన నియోజకవర్గ స్థాయి సభలు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 02 నేటి శుభోదయ :అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు అయినప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం బోధన్ పట్టణం ఆచన్ పల్లిలోని ఏ.ఆర్ గార్డెన్ లో శనివారం నిర్వహించిన బోధన్ నియోజకవర్గ సభలో కలెక్టర్ ఇలా త్రిపాఠి,మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.పంట రుణాల మాఫీ,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్ల పథకం,గృహ జ్యోతి,చేయూత పథకం,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు,కొత్త రేషన్



కార్డులు,సన్న బియ్యం పంపిణీ,సన్న ధాన్యంకు బోనస్ చెల్లింపు తదితర వాటి ద్వారా లబ్ది పొందిన వారి వివరాలు చదివి వినిపించారు.పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల తమకు చేకూరిన ప్రయోజనాల గురించి సభలో తమ అనుభవాలను తెలియజేస్తూ,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ......తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ,రాష్ట్ర ప్రగతి,సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు.అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించడానికి,సమస్యల పరిష్కారానికి ఈ సభలు దోహదపడతాయని అన్నారు.ప్రభుత్వం రైతు భరోసా పథకం,ఇందిరమ్మ ఇండ్లు,మహాలక్ష్మి పథకం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500/-కి గ్యాస్ సిలిండర్,గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్),కళ్యాణలక్ష్మి /షాదీ ముబారక్,చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని,లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు.ఇంకనూ అర్హులు మిగిలి ఉంటే మున్సిపల్,ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హత కలిగిన వారికి ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని భరోసా కల్పించారు.ఇందిరమ్మ ఇళ్ళ మంజూరీ తెలుపబడిన లబ్దిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు.వివిధ దశల ఇంటి నిర్మాణ స్థితిని లబ్ధిదారులు వారే స్వయంగా సెల్ఫ్ ఫోటో క్యాప్చరింగ్ ద్వారా ఇందిరమ్మ వెబ్ సైట్ లో అప్లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారని గుర్తు చేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.త్వరలోనే ప్రభుత్వం రెండవ విడత కింద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం,అంగన్వాడీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహార పథకాన్ని త్వరలో అమలు చేయనుందని వివరించారు.ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలని,బడి బయటి పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు.ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తోందని,ఇందులో భాగంగానే ఇటీవలే బోధన్ శివారు బెల్లాల్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం,మొక్కజొన్న సేకరణ జరుపుతున్నామని అన్నారు.ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మొక్కజొన్న పంట కోల్పోయిన బాధిత రైతులకు పరిహారం అందజేయబడుతుందని తెలిపారు.సర్వైకల్ క్యాన్సర్ నిరోధం కోసం ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత వేసవిలో ఆరోగ్య పరిరక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.జిల్లాలో అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.కాగా,ఇసుక అక్రమ రవాణాను ఎంతమాత్రం ఉపేక్షించబోమని,ఇసుక అవసరం ఉన్న వారు మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ....బోధన్ పట్టణంలోని అన్ని వార్డులలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని,స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఎనలేని సహకారం అందిస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా కమిషన్ రూపంలో సమకూరిన రూ.3.80 కోట్ల చెక్కును మహిళా సంఘాలకు పంపిణీ చేశారు.అదేవిధంగా ఐసిడీఎస్ ద్వారా వంద అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులకు సెల్ ఫోన్లు అందజేశారు.ముగ్గురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ చేశారు.ఈ సభలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్,డీడబ్ల్యూఓ పద్మ,ఏపీసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ వారాహి దేవిని దర్శించుకున్న మాజీ మంత్రి హరీష్ రావు




గజ్వేల్, 02 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ వారాహి అమ్మ ట్రస్టు వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ వారాహి దేవి సమేత ప్రత్యంగిరా దేవి, శరభేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం రోజు హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు. శ్రీ వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు హరీష్ రావును ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు, శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ శ్రీ మాతృశ్రీ మమతమ్మ మాట్లాడుతూ వారాహి అమ్మ వారి ఏకశిలా విగ్రహమని దేశంలోనే అరుదైన ప్రతిమ అని, ఎన్నో శక్తులు కలిగిన వారాహి అమ్మవారి దర్శనం చేసుకుంటే కష్టాలు తొలిగి, జీవితం సుకమయమవుతుందని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అమరేందర్, కుకునూరుపల్లి గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య లు మాట్లాడుతూ శ్రీ వారాహి అమ్మవారి దేవాలయ నిర్మాణం కుకునూరుపల్లి గ్రామంలో నిర్మించాలనే ఆలోచనతోపాటు ఆచరణ చేసిన శ్రీ వారాహి అమ్మ ట్రస్ట్ చైర్మన్ మాతృశ్రీ మమతమ్మకి ప్రత్యేక ధన్యవాదాలని, శ్రీ వారాహి అమ్మవారి దేవాలయం గ్రామంలో వెలవడం గ్రామ ప్రజలు చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఆదివారం రోజున అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని కుకునూరుపల్లి మండల పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, దేవి రవీందర్, జక్కని యాదగిరి, గ్రామ వార్డ్ మెంబర్ రఘుపతి, మాజీ సర్పంచ్ రెడ్డమైన కనకయ్య, పలు గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# రైతుల సమస్యలపై బీజేపీ పోరు: మంగళవారంలోగా నత్తనడకన సాగుతున్న ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని

**జిల్లా అధికారులకు దినేష్ పటేల్ కులచారి అల్టిమేటం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 02 నేటి శుభోదయ :జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంపై భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ..రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు శనివారం వారు పార్టీ ముఖ్య నేతలతో కలిసి జిల్లా అడిషనల్ కలెక్టర్,ఇతర అధికారులతో సుమారు గంట పాటు సుదీర్ఘంగా చర్చించారు.ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం వల్ల రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సి వస్తోందని,నిరాశతో అన్నదాతలు,ప్రజా ప్రతినిధులు ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు.మొన్న మోపాల్ మండల పర్యటనలో లారీల కొరత గురించి అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా,వారు స్పందించి లారీలు ఏర్పాటు చేసినప్పటికీ,క్షేత్రస్థాయిలో ఇంకా సమస్యలు వేధిస్తున్నాయని తెలిపారు.సుమారు180 దొడ్డు రకం ధాన్యం లారీలు రైస్ మిల్లుల వద్దే అన్-లోడింగ్ కాక నిలిచిపోయాయని,వెంటనే రైస్ మిల్లర్లతో మాట్లాడి అన్-లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని అడిషనల్ కలెక్టర్ చెప్పారు.బోధన్‌లోని కొన్ని రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలని కోరుతూ జిల్లా అధికారులను కోరగా,వారు ఈ విషయాన్ని సివిల్ సప్లైస్ కమిషనర్ ని అడగాలని సూచించడంతో వెంటనే జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీందర్ తో ఫోన్లో మాట్లాడగా ఆయన సానుకూలంగా స్పందించి,వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలని కమిషనర్ ఆదేశించారు.కమిషనర్ చొరవతో వెంటనే కేటాయింపులు జరిగినందుకు గాను,దినేష్ పటేల్ సివిల్ సప్లైస్ కమిషనర్ స్టీఫెన్ రవీందర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రైతుల దుస్థితిని వివరించగా,సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్.. రాబోయే రెండు మూడు రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.ఒకవేళ మంగళవారంలోపు కొనుగోలు ప్రక్రియ వేగవంతం కాకపోయినా,రైతుల సమస్యలు పరిష్కారం కాకపోయినా... భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడబోమని దినేష్ పటేల్ ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పద్మా రెడ్డి,నాయిడి రాజన్న,కార్పొరేటర్లు చింత శ్రీనివాస్ రెడ్డి,పసునూరి రమేష్,సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి,మండల అధ్యక్షులు ఆనంద్,మాజీ కార్పొరేటర్ కోర్వ గంగాధర్,చికోటి రవి,ఎర్రం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు

**ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వ సాయం కొండంత అండ**

**స్వయం సహాయక సంఘాల రుణాలతో మహిళా సాధికారత సాధ్యం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 02,( నేటి శుభోదయ),పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం చుంచుపల్లి మండలంలోని కమ్మ సత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు సుమారు రూ. 6.22 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వ సాయం కొండంత అండగా నిలుస్తోందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 86 మందికి రూ. 86.09 లక్షల విలువైన చెక్కులను అందజేశామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల రుణాలతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆకాంక్షిస్తూ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 49 సంఘాలకు రూ. 5.25 కోట్ల రుణాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ



నిధి ఒక గొప్ప భరోసా అని, నియోజకవర్గంలోని 72 మంది బాధితులకు రూ. 35 లక్షల విలువైన వైద్య సహాయం మంజూరైందని వివరించారు. ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందడమే నిజమైన అభివృద్ధి అని, అర్హులైన ఏ ఒక్కరూ నష్టపోకుండా పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిధులను మంజూరు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గం లోని ప్రతి పేదవాడి కష్టంలో పాలుపంచుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధు కమిషనర్ సుజాత సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, మండల ఎమ్మార్వో పుల్లయ్య, ఎంపీడీవో సుభాషిణి, ఎమ్మార్వో నాగరాజు, ఎక్సైజ్ సీఐ జయశ్రీ కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# జమాల్ ఖాన్ సారధ్యంలో టిడిపి పార్టీలో భారీగా పలు కుటుంబాలు చేరిక



ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: అన్నార్తులకు ఆసరాగా, నిర్భాగ్యులకు నీడనిస్తూ, అగ్ని ప్రమాద బాధితులకు అండగా సేవలందిస్తున్న టిడిపి చింతూరు మండల అధ్యక్షులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ సేవలను గుర్తించి ప్రజలు ఆకర్షితులై మండలంలో పలు గ్రామాల్లో భారీగా తెలుగుదేశం పార్టీలో స్వచ్ఛందంగా జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో చేరుతున్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశానుసారం చేపట్టిన చేరిక కార్యక్రమాలు భారీగా పార్టీలో చేరుతున్న ప్రజలు.ఇదే క్రమంలో శనివారం మండలంలోని దయ్యాలవాయి. గ్రామంలో 25 కుటుంబాలు. వెదుర్ల గూడెం గ్రామంలో 16 కుటుంబాలు.సౌరకుంట గ్రామంలో 40 కుటుంబాలు మొత్తంగా 81 కుటుంబాలు కు గాను 180 మంది టీడీపీ పార్టీలో జమాల్ ఖాన్ సమక్షంలో తెలుగుదేశం కండువలను కప్పుకొని పార్టీలో చేరటం జరిగింది. అడిగింది తడవుగా సమస్యలు ఉన్నచోట పరిష్కారం దిశగా ప్రత్యక్షమవుతూ గిరిజన మారుమూల గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను రహదారి సౌకర్యాలను స్వచ్ఛందంగా జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా ఎటువంటి లాభ పేక్ష లేకుండా తనదైన శైలిలో సంక్షేమమే పరమావధిగా భావిస్తూ ప్రజా క్షేమమే ప్రతిక్షణం అహర్నిశలు ప్రజల



కోసం పాటుపడే ఏకైక వ్యక్తిగా జమాల్ ఖాన్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. అంధకారం నెలకొన్న గిరిజన గ్రామాల్లో అధికారులను సమన్వయం చేసి విద్యుత్ వెలుగులను నింపినారు. బాధ్యత కుటుంబాలకు అంగవైకల్యం తో బాధపడుతున్న వారికి తన వంతు సాయంగా ఆర్థికంగా ఆరోగ్యపరంగా సేవలను అందిస్తూ అందరి వాడిలా అందరిలో ఉంటూ అందరి మనసులను చూరగొంటూ ముందుకు వెళుతున్న జమాల్ ఖాన్ ఎంత ఎదిగిన ప్రజల మధ్య ఒదిగి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఈ క్రమంలోనే చింతూరు మన్యంలో ప్రజలు ఆయన సేవలను గుర్తించి భారీగా చేరటం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, మండల కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, సోడి శ్రీను, గ్రామ అధ్యక్షులు, మండల సొసైటీ చైర్మన్ చిట్టిబాబు, ఎన్నిక సత్యం యూనిట్ కన్వీనర్, గ్రామ కార్యదర్శి సరియం రవీంద్రబాబు, రఘు, తోడం జోగయ్య, కమిటీ సభ్యులు అశోక్, పోడియం రాజయ్య, రమేష్ బూత్ కన్వీనర్ పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి పునాది

**– 'విజ్ఞాన్' లో ప్రపంచ పత్రికాస్వేచ్ఛ దినోత్సవ సదస్సు**




ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ప్రతీ సంవత్సరం మే 3 వ తేదీన ' ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం ' జరుపుకుంటారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాల్గవ స్థంభం గా పిలువబడుతూ, ప్రజలను నిరంతరం చైతన్యపరుస్తూ, సమాజాభివృద్ధి లో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న పత్రికా రంగం స్వేచ్ఛగా పనిచేసే 'సుస్థితి 'కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక ' విజ్ఞాన్ ' విద్యాసంస్థలో ఈ అంశంపై శనివారం జరిగిన అవగాహనా సదస్సు లో ఆయన మాట్లాడుతూ కత్తి కంటే కలం పదునైనదని, ఆ కలం స్వేచ్ఛగా కదిలినపుడే ప్రజలకు నిజాలు తెలుస్తాయని, తద్వారా ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమాజభివృద్ధి కి పాటుపడే అవకాశం కలుగుతుందని వివరించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ 1991 లో ఆఫ్రికా లోని 'విండ్హోక్' లో జరిగిన యునెస్కో సదస్సు లో పేర్కొన్న డిక్లరేషన్ కు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి 1993 లో మే 3 వ తేదీని పత్రికా స్వేచ్ఛ దినోత్సవం గా ప్రకటించిందని, స్వేచ్ఛగా పనిచేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాది గా నిలిచే అవసరాన్ని గుర్తించటం మరియు విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్ట్ లకు నివాళులు అర్పించటం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. నేటి జర్నలిజం అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నదని, వాటిని అధిగమించి నిజాలు నిర్భయంగా రాసి సమాజంలో జవాబుదారీతనం, నిజాయితీతో కూడిన ప్రజాపాలనకు వారధి గా నిలిచే ' కలం యోధులు ' స్వేచ్ఛగా తమ విధులు నిర్వర్తించే వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని విద్యాసంస్థ కరెస్పాండెంట్ నర్సయ్య పేర్కొన్నారు. " నిర్భయంగా మనగలిగే పాత్రికేయరంగమే ప్రజాస్వామ్యానికి పునాది " అని వివరిస్తూ పశ్చిమాసియా యుద్ధం ( ఇరాన్ – అమెరికా ) లో విధులు నిర్వహిస్తూ అసువులుబాసిన జర్నలిస్ట్ లకు ఘనంగా నివాళులు అర్పించారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 02,( నేటి శుభోదయ),రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.ముందుగా దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన, సమగ్ర విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదన్నారు. యంగ్ ఇండియా పథకం కింద నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు వసతి, పోషకాహారం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, హాస్టల్ వసతులతో ఈ విద్యాసంస్థ నిర్మించబడుతుందని పేర్కొన్నారు. ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు.అనంతరం దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామం నుండి బురదమడుగు వరకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ రహదారి పూర్తయిన తర్వాత చింతగుప్ప, బురదమడుగు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు గణనీయమైన ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు.ములకపాడు గ్రామంలోని మినీ స్టేడియంలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌తో కూడిన మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. గ్రామీణ యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మినీ ఇండోర్ స్టేడియంలో కల్పించిన సదుపాయాలను జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టులో మంత్రి, కలెక్టర్ కలిసి షటిల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యాలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని, మొదటి విడత విజయవంతంగా పూర్తయిందని, రెండో విడతను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రైతుల సంక్షేమంపై మాట్లాడుతూ ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే దిశగా రహదారులు, విద్య, ఆరోగ్యం, క్రీడా రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా అందిస్తూ సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల, రహదారి, క్రీడా వసతుల అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, రవాణా, క్రీడా రంగాల్లో పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు నిజంగా పేదల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని తెలిపారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ద్వారా జిల్లాలో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున...

# మహిళల రక్షణ కోసం ఉద్దేశించిన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

**జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి పిలుపు**

**కలెక్టర్ చొరవతో గృహ హింస నిరోధక చట్టంపై**

**మిషన్ అపరాజిత పేరుతో అవగాహన సదస్సు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 02 నేటి శుభోదయ :మహిళల రక్షణ కోసం ఉద్దేశించిన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని నిజామాబాద్ జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి సూచించారు.అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ గౌరవానికి భంగం వాటిల్లనివ్వకుండా,హక్కులను కాపాడుకోగల్గుతారని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అనేక మంది మహిళలు గృహ హింసకు సంబంధించిన అంశాలపై అర్జీలు అందించడాన్ని దృష్టిలో పెట్టుకుని,గృహ హింసకు వ్యతిరేకంగా



మహిళల్లో చైతన్యం పెంచేలా జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి చొరవతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా నిజామాబాద్ జిల్లాలో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'మిషన్ అపరాజిత' పేరుతో గృహ హింస నిరోధక చట్టంపై శనివారం సాయంత్రం కలెక్టరేట్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించబడాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే అంగన్వాడి కార్యకర్తలను,మహిళా సర్పంచ్ లను ఆహ్వానించారు.జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేయగా,కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఆర్మూర్ సెషన్స్ జడ్జి శ్రీదేవి,అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొని గృహ హింస నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు.గృహహింసకు గురైన బాధిత మహిళల ఇబ్బందులను తెలుసుకుని,వారికి తగిన సహకారం లభించేలా చూస్తామని సాంత్వన కల్పించారు.ఓ బాధితురాలికి అదార్ కార్డు లేకపోవడం వల్ల గృహ హింస కేసు విషయంలో తగిన న్యాయం పొందడం లేదని తెలుపడంతో,కలెక్టర్ అప్పటికప్పుడే స్పందించి తన సమక్షంలోనే ఆన్లైన్ లో దరఖాస్తు చేయించడం విశేషం.ఈ సందర్భంగా జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి మాట్లాడుతూ......గృహ హింస నిరోధక చట్టం ద్వారా మహిళలకు అందుబాటులో ఉన్న హక్కులు,రక్షణ చర్యలు,చట్టపరమైన సహాయం గురించి వివరించారు.కుటుంబంలో జరిగే మానసిక,శారీరక,ఆర్థిక వేధింపులు కూడా గృహ హింస కిందికే వస్తాయని,ఇలాంటి సందర్భాల్లో మహిళలు భయపడకుండా చట్టపరమైన సహాయం తీసుకోవాలని సూచించారు.మహిళల భద్రత,వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సఖీ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.సఖీ కేంద్రాల ద్వారా అత్యవసర సహాయం,ఉచితంగా న్యాయ సహాయం,వైద్య సేవలు వంటివి ఒకే చోట అందుబాటులో ఉంటాయని వివరించారు.ప్రతీకూల పరిస్థితులు ఎదురైన సమయాలలో మహిళలు నిర్వేదానికి లోనవకుండా స్వేచ్ఛగా సరైన నిర్ణయాలు తీసుకోవాలని,సఖీ సెంటర్ ను సంప్రదించాలని,ఈ విషయాన్ని అందరికీ తెలియజేయాలని సూచించారు.పెళ్లి అనేది జీవితంలో ఒక భాగం మాత్రమేనని,మహిళల హక్కులకు అది ఆటంకంగా మారితే న్యాయం కోసం జిల్లా న్యాయ సేవాదికార సంస్థను కూడా సంప్రదించవచ్చని తెలిపారు.మహిళలు స్వతహాగా ఎంతో ఆత్మస్థైర్యం కలిగి ఉంటారని,మీ శక్తి యుక్తులను తెలుసుకుని అన్యాయాలను ధైర్యంగా ఎదురించాలని పిలుపునిచ్చారు.చిన్న నాటి నుండే ఆడపిల్లలను ధైర్యం నూరిపోస్తూ పెంచాలని,వారి గౌరవానికి భంగం కలిగినా,ఎక్కడైనా అన్యాయం ఎదురైనా తిరగబడాలని నేర్పాలన్నారు.మహిళల హక్కుల పరిరక్షణకు పకడ్బందీ చట్టాలు ఉన్నాయనే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ...... మహిళల రక్షణకు కట్టుబడి పని చేస్తున్నామని అన్నారు.ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకుని,అవసరమైనప్పుడు సఖీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళలే మహిళలకు శత్రువు అనే నానుడిని రూపుమాపే విధంగా ప్రతి మహిళా ఆపదలో ఉన్న సాటి మహిళను ఆదుకునేందుకు తన శాయశక్తుల కృషి చేయాలని హితవు పలికారు.గృహహింసకు గురైన బాధిత మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున అవరసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఆర్మూర్ సెషన్స్ జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ......చట్టాలపై అవగాహన పెరిగితేనే గృహ హింస ఘటనలు తగ్గుతాయని తెలిపారు.బాధితులు ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడానికి భయపడకూడదని,న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా గృహ హింస నిరోధక చట్టం,పోక్సో చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు వీలుగా రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ పద్మ,జీ.జీ.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగమోహన్,పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీలత,సీ.డీ.పీ.ఓలు,ఐ.సీ.డీ.ఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు....



# - మొక్కజొన్నకు దిక్కేది...- మండలం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోగందరగోళం

**– రైతుల్లో ఆందోళన – రైతులకు గన్ని బ్యాగ్ లు తక్షణమే అందించాలి**

**– బిఆర్ఎస్ మండల నాయకులు చిర్రా కృష్ణయ్య డిమాండ్**



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలంలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పత్తికి ప్రత్యామ్నాయంగా పెద్ద ఎత్తున మొక్కజొన్న పంట వేసిన రైతులకు ఇప్పుడు కొనుగోలు సమస్యలు తలెత్తడంతో ఆందోళన నెలకొంది.మండలం లోని పలు గ్రామాల్లో గోనె సంచుల కొరత తీవ్రంగా కనిపిస్తోంది. సంచులు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో కాటాలు (కొలతలు) పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పటికే తెచ్చిన మొక్కజొన్న ధాన్యం కూడా కళ్లాల వద్దే పేరుకుపోయి ఉంది.లారీలు అందుబాటులో లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది. కాటాలు వేసిన బస్తాలు కూడా తరలింపు లేక గోదాములకు చేరకుండా కళ్లాలకే పరిమితమవుతున్నాయి. తల పట్టుకున్న రైతన్న లు తిరుమలాయపాలెం మండలం లో భక్త రామదాసు ప్రాజెక్టు ద్వారా నీళ్లు రావటంతో ఎండాకాలం సైతం చెరువులు పూర్తిగా నిండుకుండల్లా ఉండడంతో ఈ ఖరీఫ్ పత్తి పంట వేయడంతో ప్రతి దిగుబడి ఆశాజనకంగా లేకపోవడంతో వెంటనే రైతులు పత్తిని చెడగొట్టి మొక్కజొన్న సాగు చేయటంతో మొక్కజొన్న పంట దిగుబడి రావటంతో రైతులు మార్కెట్‌లో సరైన ధరలు లేక, ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థ సక్రమంగా లేక తీవ్ర నిరాశలో ఉన్నారు. ఒక వైపు మొక్కజొన్న, మరో వైపు వరి ధాన్యం కూడా కొనుగోలు దిక్కు లేక కళ్లాల వద్దే ఉండిపోవడంతో రైతుల వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. గోనె సంచులు, లారీలు సమకూర్చి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్నారు. అలాగే మొక్కజొన్నకు కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) అమలు చేసి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు."పంట పండించిన రైతుకు గిట్టుబాటు ధర, సమయానికి కొనుగోలు కల్పించాలి" అని టిఆర్ఎస్ మండల నాయకులు రైతు చిర్రా కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు చురుకుగా చర్యలు తీసుకుని ఈ సమస్యకు పరిష్కారం చూపుతారా అన్నది చూడాలి.

# పెద్దదగడ గ్రామం లో జనగణన ట్రైనింగ్ కార్యక్రమం.



నేటి శుభోదయ: వనపర్తి జిల్లా చిన్నంబావి మండలపరిధిలో పెద్దదగడ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ పాఠశాలలో జనగణన ట్రైనింగ్ మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మండల ప్లానింగ్ & స్టాటిస్టిక్స్ అధికారి మహేశ్వరి పాల్గొని, సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్లకు సెన్సస్ కిట్లు పంపిణీ చేశారు. అలాగే జనగణన కార్యక్రమానికి చార్జ్ ఆఫీసర్‌గా ఉన్న తహశీల్దార్ శ్రీనివాసులు, ఫీల్డ్ ఆఫీసర్లు నాగరాజు, రవి, సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్లకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు వివరించి, అధికారులు తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.

# అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

**నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 02 నేటి శుభోదయ :ఈ నెల 3వ తేదీన(ఆదివారం) జరగనున్న నీట్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు.జిల్లాలో 3334 మంది పరీక్షకు హాజరు కానున్నారని,ఈ మేరకు డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ భవనంలో,అదేవిధంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ భవనంలో,నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని యూజీ బ్లాక్ లో,ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్ బ్లాక్ లో,బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో,నిజామాబాద్ కంటేశ్వర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో,మాక్లూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు.ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక నోడల్ అధికారిని నియమించామని అన్నారు.కాగా అభ్యర్థులు పరీక్ష ప్రారంభం అయ్యే సమయానికి కనీసం అరగంట ముందే లోనికి చేరుకోవాల్సి ఉన్నందున,నిర్ణీత సమయానికి ముందే కేంద్రాలకు చేరుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని అన్నారు.నిర్ణీత సమయం దాటిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు.పరీక్ష హాల్ లోనికి వెళ్లే ముందు బయోమెట్రిక్ హాజరు,రిజిస్ట్రేషన్,తనిఖీ వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు ముందస్తుగానే చేరుకోవాలన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు,ఐ.డి ప్రూఫ్,లేటెస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోను తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు.ఎలక్ట్రానిక్ ఉపకారణాలైన మొబైల్ ఫోన్లు,డిజిటల్ చేతి గడియారాలు,బ్లూటూత్ వంటివి అనుమతించబడవని అన్నారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని,పకడ్బందీ నిఘా నడుమ సజావుగా పరీక్ష జరిగేలా చర్యలు తీసుకున్నామని,గట్టి పోలీసు బందోబస్తు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

## శంషాబాద్ లేబర్ అడ్డ కార్మికులతో సమావేశం

### భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్సగిరి



రాజేంద్రనగర్,మే 3(నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్సగిరి లేబర్ అడ్డ దగ్గర కార్మికులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నర్సగిరి మాట్లాడుతూ..పెరుగుతున్న ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులకు కూడా లేబర్ మీద తాపీ మేస్త్రి,గోవా కట్టే మేస్త్రి లకు ఒక్క రోజుకు1300 రూపాయలు,ప్లంబర్ వర్క్,పెయింటింగ్,ఎలక్ట్రీషన్ వర్క్ చేసే కార్మికులకు1200 రూపాయలు,పారా పని చేసే కార్మికునికి 1000 రూపాయలు,లేబర్ అడ్డ మీద ఆడవారికి 900 రూపాయలు అదేవిధంగా కాంక్రీట్ పనిచేసే కార్మికునికి 1050 రూపాయలు,మట్టి పని ఒక జోడి అంటే ఇద్దరికీ 2000 రూపాయలు లేబర్ అడ్డ మీద పనిచేసే కార్మికులకు ఇంటి యజమాని కానీ పరిశ్రమల యజమానులు కానీ ఎవరైనా పనికి తీసుకుపోయినచో ఈ యొక్క విధంగా కార్మికులకు వేతనాలు ఒక రోజుకి ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.యజమానులు కార్మికులని పనులకు తీసుకుపోయే ముందు కార్మికునికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డు ఉన్నదా లేదా అని కార్మికులని పనులకు తీసుకువెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల ఎఐటిసి కార్యదర్శి గిలక రాజు,కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# అనర్హులను గుర్తించండి ఏరివేద్దాం

**– 'అక్రిడిటేషన్ల'లో అవకతవకలపై టీడబ్ల్యూజేఎఫ్ ఫిర్యాదుపై మంత్రి పొంగులేటి స్పందన – అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ కార్డులు**


**– నిబంధనల పేరుతో పెద్దపత్రికలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా అక్రిడిటేషన్ల కేటాయింపులో పారదర్శకత లోపిస్తుందని, అనర్హులకు అక్రిడిటేషన్ల జారీకి కొందరు పైరవీకారులు అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో అక్రిడిటేషన్ లు ఇవ్వటానికి వీల్లేదని, అనర్హుల జాబితాను తనకి ఇవ్వమని సూచించారు. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ కొంతమంది వివరాలు అందజేసింది. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో టీడబ్ల్యూజేఎఫ్ నేతలు శనివారం మంత్రి పొంగులేటిని కలిశారు. అక్రిడిటేషన్ల ఎంపికలో పారదర్శకత లోపించిందని, ఎంపిక ప్రక్రియ సజావుగా సాగేలా చూడాల్సిన అక్రిడిటేషన్ ల కమిటీలో కొందరు తమకు అనుకూలమైన అనర్హులకు అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని టీడబ్ల్యూజేఎఫ్ బృందం మంత్రి దృష్టికి తీసుకువచ్చింది. అక్రిడిటేషన్ల ఎంపిక ప్రక్రియను అబాసపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. అనర్హులు (నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ లు) అనేక మంది వివిధ పత్రికలు, వివిధ మీడియా సంస్థల యాజమాన్యాలకు డబ్బులు ముట్టజెప్పి అక్రమార్గంలో అక్రిడిటేషన్ పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపింది. అక్రిడిటేషన్ల ఎంపిక ప్రక్రియ క్రమ పద్ధతిలో కొనసాగలేదని, ముందుగా పెద్ద పత్రికలు, ఆ తర్వాత మీడియం, చిన్న పత్రికలు, ఇండిపెండెంట్ జర్నలిస్టులు ఈ ఆర్డర్ లో ఎంపిక జరగాల్సి ఉండగా, దీనికి విరుద్ధంగా చేశారని పేర్కొంది. పెద్ద పత్రికల విషయంలో సంబంధం లేని సర్టిఫికెట్లను జొప్పించి సర్క్యులేషన్ పేరుతో రక రకాల కొర్రిలు పెడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చింది. అక్రిడిటేషన్ ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా సజావుగా సాగేలా చూడాలని కోరింది. అలాగే ఏ అర్హుడికి అన్యాయం జరగకుండా, అనర్హులకు అక్రిడిటేషన్ ఇవ్వకుండా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. రాజ్యసభ సభ్యుడి పి.ఆర్.ఓ, మంత్రుల ఫోటో గ్రాఫర్లు, మంత్రుల పి.ఆర్.ఓ లు, ప్రభుత్వ ఉద్యోగుల భార్యలు, పత్రికల బి.ఎం, జి.ఎం. ఆర్.ఎం ల బంధువులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టుల భార్యలు, పిల్లలు, ఆటో డ్రైవర్లు, పాన్ షాపుల నిర్వాహకులు, అనధికారిక చిట్టీ వ్యాపారం నడిపే, వడ్డీ వ్యాపారాలు నడిపేవారికి కార్డులు జారీ కాకుండా చూడాలని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఏ ఒక్క అనర్హుడికీ కార్డు జారీ కాకుండా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జానీపాషా, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు తురగ ఆర్ మూర్తి, అక్రిడిటేషన్ కమిటీ మెంబర్స్ మధులత, అర్షద్, కొరకొప్పుల రాంబాబు, బాలకృష్ణ, శివారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మారూర్ గ్రామంలో తిమ్మ రెడ్డి వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న

### చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారు గ్రామంలో తిమ్మారెడ్డి వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. చిన్నంబావి మండల ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి ప్రథమ కుమారుడు గణేష్ రెడ్డి సాయి సుమన రెడ్డి వివాహ రిసెప్షన్ వారి ఆహ్వానం మేరకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఆశీర్వదించిన వారిలో చిన్నంబావి మండల జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి, కొల్లాపూర్ మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి, నాయకులు వెల్టూర్ సంకటి మద్దిలేటి, ఈదన్న యాదవ్, ఉలుపాల మహేశ్వర్ రెడ్డి కేతపాగ సుధాకర్, తగరం కుర్మయ్య, ఎల్లారెడ్డి, తగరం ఉగ్ర నరసింహ, తగరం డ్రైవర్ కురుమయ్య, మియాపూర్ శివ, తగరం హిట్లర్ నరసింహ, తగరం నాగరాజు, సందేపోగు కుర్మయ్య, తగరం మద్దిలేటి, తగరం కృష్ణ, దేవరపోగు శివకుమార్, తగరం నాగేష్, బూర్గ శివకృష్ణ, బూరుగ బాలు, ప్రకాష్, తగరం మధు, తగరం ఈశ్వర్, తగరం శ్రీకాంత్, తగరం శివ, మరియు బన్నీ తదితరులు, వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని వివాహ రిసెప్షన్ లో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డికి వినతి

### ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇప్పించాలని తిర్మన్ పల్లి గంగపుత్ర కులస్తుల విజ్ఞప్తి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 02 నేటి శుభోదయ :నిజామాబాద్ రూరల్ మండలం తిర్మన్ పల్లి గ్రామం చెరువులో గల గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇప్పించాలని కోరుతూ.. సర్పంచ్ మోహన్ నేతృత్వంలో గంగపుత్ర కులస్తులు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలోని చెరువులో గల గంగమ్మ తల్లి విగ్రహానికి నిత్యం పూజలు చేస్తుంటామని వర్షాకాలంలో విగ్రహం మునిగిపోతూ వస్తుందన్నారు.కావున తమంతు చందాలు వేసుకొని ఆలయ నిర్మాణానికి పూనుకున్నట్లు దానికి సంబంధించిన అనుమతులు సంబంధిత అధికారుల ద్వారా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆ దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్,స్థానిక నాయకులు కిరణ్,గంగపుత్ర కులస్తులు,గ్రామస్థులు ఉన్నారు.

## ఏకశిలా పర్వత శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



వికారాబాద్ మే 02 ఏప్రిల్ నేటి శుభోదయ :కుల్కచర్ల మండల పరిధిలోని బండ వెల్కిచర్ల గ్రామంలో ఉన్న ఏకశిలా పర్వతంపై వెలసిన పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి దాతలు సహకరించాలని దేవాలయం మాజీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, కార్యనిర్వహక అధికారి బాల నరసయ్య కోరారు. దక్షిణ భారతదేశంలోనే ఏకశిలా పర్వతంగా పేరుగాంచిన ఈ ఆలయం రోజురోజుకు భక్తుల ఆదరణ పొందుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.దేవాలయంలో శాశ్వత అభివృద్ధి పనులను ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న నేపథ్యంలో భక్తులు వస్తురూపంలో కానుకలు సమర్పించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, హిందూ సంఘాల సమన్వయంతో ఆలయ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారులు పాండు శర్మ, దశరథం, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, దేవాలయం కమిటీ మాజీ సభ్యులు పాల్గొన్నారు.

## చౌదర్ పల్లీ లో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట




నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం చౌదర్ పల్లీ గ్రామంలో శ్రీ శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గ్రామంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగింది.రెండవ రోజు దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా గణపతి ప్రార్ధన యాగశాల ప్రవేశము మండప పూజలు అవాహిత దేవత హవనములు మరియు భక్తులచే గణపతి మన్య సూక్త మృత్యుంజయ మహా సుదర్శన హోమము దాన్యాధివాసం మాధ్యాహిక్త పూజ విశ్రాంతి 81 కలశములతో మహాస్థాపనము అభిషేకము పుష్ప సహిత సయ్య దినము ప్రదోష పూజ మంగళహారతి మంత్రపుష్పం కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చరణలతో మధ్య.భక్తులతో గ్రామ ప్రజల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం




కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం సంగెం గ్రామంలోని ఏడోవ వార్డులో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. ఈ సమస్యపై గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ వేణుగోపాల్ చారి వెంటనే స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు బోర్ మోటార్‌లో ఉన్న లోపాలను గుర్తించి తక్షణమే రిపేర్ పనులు చేపట్టించారు. పనులు వేగవంతంగా పూర్తి కావడంతో నీటి సరఫరా తిరిగి పునరుద్ధరించబడింది. దీంతో స్థానికులకు పెద్ద ఎత్తున ఉపశమనం లభించింది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్యలను తక్షణమే పరిష్కరించడం తమ బాధ్యత అని సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సయ్యద్ సలీమ్, సువర్ణ రాంచంద్రయ్యతో పాటు కాలనీ వాసులు పాల్గొని సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసులమని నమ్మించి ఓ మహిళా వద్ద నుంచి మూడు తులాల బంగారు

### మంగళసూత్రాన్ని అపహరించిన ముగ్గురు దుండగులు

సికింద్రాబాద్ : పోలీసులమని నమ్మించి నేరాలు జరిగే ప్రాంతంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేస్తూ,ఓ మహిళను నమ్మించి తన నుండి మూడు తులాల బంగారు మంగళసూత్రాన్ని అపహరించుకొని పరారైనట్లు ఓ బాధితురాలు కార్ఖానా శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. హస్మత్ పేట్ అంజయ్య నగర్ ప్రాంతానికి చెందిన పద్మ అనే మహిళ ఇళ్లలో పని మనిషి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇళ్లలో పని చేసేందుకు వెళ్లి తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో కూరగాయలు తీసుకున్న అనంతరం ఆమె ఇంటికి వెళ్లే క్రమంలో మధ్యాహ్నం అంజయ్య నగర్ సమీపంలో ముగ్గురు వ్యక్తులు ఆమెను ఆపినట్లు ఫిర్యాదులో పేర్కొంది. తాము పోలీసులమని నిన్ననే ఇక్కడ ఓ నేరం జరిగిందని చెప్పగా ఆమె భయాందోళనకు గురైంది. తన వెంట ఉన్న మంగళసూత్రాన్ని తీసి సంచిలో వేసుకుని జాగ్రత్తగా వెళ్ళమని సూచించారు. ఇదే క్రమంలో పోలీసులుగా చెప్పిన వారిలో ఒకరు ఆమె దృష్టి మరల్చి పేపర్ లో బంగారాన్ని చుట్టి ఆమె సంచిలో వేసినట్లు నటించి బంగారాన్ని తీసుకొని ఉడాయించారు. కొంత దూరం వెళ్లిన అనంతరం అనుమానం వచ్చిన పద్మ తన బ్యాగు చూడగా అందులో బంగారం లేకపోవడంతో తనను నమ్మించి మోసం చేసి బంగారం తీసుకుని పారిపోయారని గ్రహించి వెంటనే కార్ఖానా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలలో ముగ్గురు వ్యక్తులు దగ్గరికి వచ్చి బంగారాన్ని అపహరించుకుని పరారైనట్లు స్పష్టంగా తెలుస్తుంది.

## మే 6న మెగా జాబ్ మేళా విజయవంతానికి కళాశాలల సహకారం అవసరం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో జాబ్ మేళా నిర్వహణ**

**100 కంపెనీలు -- 2000 మందికి ఉపాధి అవకాశాలు**

**ప్రతి కళాశాల నుంచి కనీసం 200 మంది గ్రాడ్యుయేట్లు హాజరు కావాలి**

**పూర్వ విద్యార్థులను సంప్రదించి నమోదు చేయించాలి -- వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం. డిగ్రీ, ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో మెగా జాబ్ మేళా నిర్వహణపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, మే 02, నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లాలో మే 6న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను విజయవంతం చేయడంలో అన్ని కళాశాలలు సమిష్టిగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పరిధిలోని డిగ్రీ, ఇంజినీరింగ్, ప్రొఫెషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో మెగా జాబ్ మేళా నిర్వహణపై సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మే 6న వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 100 కంపెనీలు పాల్గొని దాదాపు 2000 నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కళాశాల నుంచి కనీసం 200 మంది గ్రాడ్యుయేట్లను జాబ్ మేళాకు తీసుకురావాలని సూచించారు. గతంలో ప్రైవేట్ కళాశాలల నుంచి సహకారం తక్కువగా ఉన్నదని, ఈసారి తప్పనిసరిగా పూర్తి స్థాయిలో సహకారం అందించాలని ఆదేశించారు. అలాగే, ఇప్పటికే చదువు పూర్తిచేసుకుని ఉద్యోగాలు లేని పూర్వ విద్యార్థులను సంప్రదించి, వారిని ఈ మెగా జాబ్ మేళాకు నమోదు చేయించాలని సూచించారు. ప్రతి కళాశాల వాట్సాప్ గ్రూపుల ద్వారా ఈ జాబ్ మేళా సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకల్లా వేదికకు చేరుకునేలా కళాశాలలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో సెషన్ లో పాల్గొన్న పాలెపు విజయ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఫోటో సెషన్ లో 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పాల్గొన్నారు. ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆధ్వర్యంలో ఫోటో సెషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పాల్గొన్ని పాలెపు విజయ వెంకటరమణ మాట్లాడుతూ తమ హయాంలో ఖమ్మం నగరం ఎంతో అభివృద్ధి చెందింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు సేవ చేసే అదృష్టం కార్పొరేటర్ గా మీకు లభించింది

**: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: అనునిత్యం ప్రజల్లో ఉండి మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించాలి అని కార్పొరేటర్ల సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈనెల 7న పదవి విరమణ చేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన క్యాంప్ కార్యాలయం నందు శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మీరు కార్పొరేటర్లుగా గెలిచారని ప్రజలకు ఎన్నో సేవలు అందించారని ఎప్పుడు ప్రజల్లో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు.రాజకీయ పరిపక్వత లేని వాళ్ళే నన్ను వదిలి పోయారు. రాజకీయ అనుభవం ఉన్నవాళ్లు నాతో ఉన్నారు. ఎవరు పోయిన ఇప్పుడు కార్పొరేషన్ పాలించే వాళ్ళకు నేను పెట్టిన బిక్ష. నాతో ఉన్న వాళ్ళకు ఈరోజే టికెట్లు ఏనౌన్స్ చేస్తున్న, మీరు చేసిన సేవలు ఎప్పటికి మర్చిపోను. పార్టీ మారినోడి పరిస్థితి కన్నా ఉన్నవాళ్ల పరిస్థితి మెరుగ్గా ఉండి, మన ప్రవర్తన బట్టే ప్రజలు గుర్తు



పెట్టుకుంటారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తయారుగా ఉన్నారు.మరలా రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో సైతం కష్టపడి అత్యధిక స్థానాలు గెలవాలని పిలుపునిచ్చారు. సన్మానం చేసిన వారిలో కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,షేక్ మక్బుల్,దండా జ్యోతిరెడ్డి,నాగండ్ల కోటేశ్వరరావు,కూరాకుల వలరాజు, శీలంశెట్టి రమ వీరభద్రం,తోట గోవిందమ్మ రామారావు, మాటేటి అరుణ నాగేశ్వరరావు,బిక్కసాని ప్రశాంతి లక్ష్మి జస్వంత్,పసుమర్తి రామ్మోహన్,బుర్రి వెంకట్ కుమార్,బుడిగం శ్రీనివాస్,ముక్కాల కమల, పల్లా రోజ్లీనా,పగడాల శ్రీవిద్య లకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జే సి కృష్ణ, మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్,మాజీ సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, నాయకులు అమరగాని వెంకన్న,మిర్చిశాఖా అధ్యక్షులు మెంతుల శ్రీశైలం,లీగల్ సెల్ కొత్త వెంకటేశ్వరరావు,మహిళా నాయకురాలు కొల్లు పద్మ, షకీనా,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలి

### జిల్లాఅదనపు కలెక్టర్ శ్రీను.



నారాయణపేట మే 2( అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు లబ్ధి చేకూర్చాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సూచించారు. జిల్లాలో కొత్తగా ఎన్నికైన 272 మంది సర్పంచులు, 72 మంది మున్సిపల్ కౌన్సిలర్లలో చాలా మంది చదువుకున్న వాళ్ళు ఉన్నారని, గ్రామాలు, వార్డులలో మంచి పరిపాలన అందించి తమను ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రంలోని అంజనా గార్డెన్స్ లో శనివారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నియోజక వర్గ స్థాయి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్ డీ సీ/ఇన్ ఛార్జీ ఆర్డీవో రాజేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి,జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు,ఆర్డీవో మేఘా గాంధీ, సీపీవో ఖాఫువాహన్, మున్సిపల్ కమిషనర్ శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని నోడల్ అధికారి రాజేందర్ గౌడ్ చదివి వినిపించారు. అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ.. గత మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా జిల్లాలో మార్చి 6 నుంచి ఇప్పటి వరకు 10 థీమ్స్ తో జిల్లాలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పేరిట వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. 99 రోజుల కార్యాచరణ పై అందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో మార్చి 12 న ప్రజా ప్రతినిధులందరికీ ఒకరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. అలాగే ప్రతీ వారం ఒక్కో అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఏప్రిల్ 2 న జిల్లావ్యాప్తంగా అన్ని పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, వార్డులలో కౌన్సిలర్ల అధ్యక్షతన గ్రామ, వార్డు సభలు నిర్వహించుకున్నామని, 12న మండల స్థాయిలో, ఈ రోజు నియోజక వర్గ స్థాయిలో, ఈ నెల 26 న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్రస్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ వెల్లడించారు. అయితే కొత్తగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టంపై మూడు విడతలుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, తన సర్వీసులో ఎప్పుడూ ఇలాంటి శిక్షణ కార్యక్రమం చూడలేదన్నారు. ప్రజలకు మంచి పాలన అందిస్తారని ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గ్రామాలలో, వార్డులలో ప్రజా ప్రతినిధులుగా మీ ముద్ర ఉండాలని సర్పంచులు, కౌన్సిలర్లకు ఆయన సూచించారు. గ్రామ, మండల, ప్రస్తుతం నియోజక వర్గ స్థాయి లో జరిగిన ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, లబ్ధి పొందుతున్న వారి వివరాలు, ఆయా పథకాలకు ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలతో కూడిన నివేదికలను చాలా స్పష్టంగా వివరించారని చెప్పారు. రైతు భరోసా, మహా లక్ష్మీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల గురించి వివరించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలతో పాటు జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం మరికొన్ని పథకాలను ప్రవేశ పెట్టే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇది వరకు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం తో పాటు అల్పాహారం కూడా ప్రవేశపెట్టనుందని, అలాగే పాఠశాల స్థాయి వరకే అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు కొనసాగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. వీటితో పాటు కొత్తగా కుటుంబ బీమా పథకం అమలు చేయనుందని, పంటల మార్పిడి/సేంద్రియ వ్యవసాయ, అలాగే వికలాంగులు, విద్యార్థులకు వాహనాలు పంపిణీ చేసే అవకాశం కూడా ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న, చేయబోయే సంక్షేమ పథకాలను అధికారులు ప్రజాప్రతినిధులు కలసి అర్హులకు లబ్ధి చేకూర్చాలని ఆయన పునరుద్ఘాటించారు. ఇక జిల్లాలో ఈ సీజన్ వరి ధాన్యం సేకరణకు 162 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జూన్ నెలాఖరు వరకు ఆయా కేంద్రాలలో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన 24 గంటల లోపు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని అదనపు కలెక్టర్ తెలిపారు. గతేడాది జరిగిన లోటు పాట్లను అధిగమించి ఈ సారి కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ నెల 11 నుంచి జూన్ 9 వరకు జన గణన కొనసాగుతుందని, ఎనిమిరేటర్స్ ప్రతీ ఇంటికి వెళ్ళి ఆయా కుటుంబాల వివరాలు నమోదు చేస్తారని, అంతలోపు ఎవరికి వారే ఆన్ లైన్ లో స్వీయ గణన చేసుకుంటే హౌసింగ్ లిస్ట్ పూర్తవుతుందన్నారు. స్వీయ గణన చేసుకుని, ఐ.డీ. నెంబర్ సేవ్ చేసుకుంటే మన ఇంటికి ఎనిమరేటర్ వచ్చినప్పుడు కేవలం మన ఐడీ నంబర్ చెబితే మన వివరాలన్నీ ఎనిమరేటర్ సులువుగా నమోదు చేసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. స్వీయ గణన లో రాష్ట్రంలో మిగతా జిల్లాల కంటే మన జిల్లా చాలా వెనుక బడి ఉందని, సర్పంచులు, కౌన్సిలర్లు స్వీయ గణన పై అవగాహన కల్పించి, ఆన్ లైన్ లో వారి వివరాలను నమోదు చేయించాలని ఆయన కోరారు. జిల్లాలో ఈ సారి పదో తరగతి పరీక్షా ఫలితాలు మెరుగ్గా వచ్చాయని, గతేడాది 95 శాతం ఉత్తీర్ణత ఉంటే ఈ సారి 98 శాతానికి పెరిగిందని, ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో నాగర్ కర్నూల్ జిల్లాను మన జిల్లా ఉత్తీర్ణత శాతంలో వెనక్కి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వం విద్య పై పెడుతున్న పెట్టుబడి వృథాగా పోదని ఆయన అభిప్రాయ పడ్డారు. జిల్లాలోని మక్తల్ నియోజక వర్గంలో గొల్లపల్లి శివారులో 20 ఎకరాలలో, అలాగే నారాయణ పేట మండలం లోని లింగంపల్లి వద్ద 20 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించబోతుందని, ఆ పాఠశాలలు ప్రారంభమైతే పదో తరగతి పరీక్షా ఫలితాలలో మన జిల్లా మరింత ప్రగతి సాధించడం ఖాయమని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచిస్తూ.. ఉదయం 11 గంటలలోపు పనులు పూర్తి చేసుకుని ఇంటికి వెళ్లాలని, ప్రతీ గ్రామంలో ఒక చలి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజా ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. వేసవిలో ఏదైనా అనుకోని సంఘటన జరిగితే సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళి తగిన చికిత్స తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం పలువురు చేనేత కార్మికుల కు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు అమరేందర్ కృష్ణ,తిరుపతయ్య, సింధుజా, రామ్ కోటి, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఏఈలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, నియోజక వర్గానికి చెందిన సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే

### "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం.

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.





నిర్మల్ జిల్లా ప్రతినిధి మే1 శనివారం, ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్ వేదికగా "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ గీతాలాపనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే ఫలాలు ప్రజలకు మెరుగ్గా అందించటమే "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ పట్టణ ప్రాంతాలలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, విద్య, వైద్యం, అరైవ్ అలైవ్ వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించమని అన్నారు. వచ్చేవారం రైతు వారోత్సవాలు, తదితర కార్యక్రమాలు ప్రణాళిక అనుగుణంగా నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వం పేదల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని, త్వరలోనే ఇందిరమ్మ జీవిత బీమా, ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్, తదితర మరిన్ని నూతన పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో, డివిజన్ స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. దరఖాస్తుల పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉంటుందని చెప్పారు. ఇటీవల వెల్లడైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు.

### ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది:

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ప్రభుత్వం ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనే 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమాన్ని అమలుపరుస్తుందని వివరించారు. ప్రభుత్వము అమలు పరుస్తున్న పథకాల వల్ల ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గానికి 6 వేల 155 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. 53 వేల కుటుంబాలకు 200 యూనిట్ల సబ్సిడీ విద్యుత్ అందుతుందని వివరించారు. కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర ఎన్నో పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు మొదలుకొని యూనివర్సిటీల వరకు విద్యాభివృద్ధికి చొరవ చూపుతోందని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అధికారుల తోడ్పాటు అవసరం అన్నారు. ఇటీవలి వివిధ ప్రమాదాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన పలువురు విద్యార్థులను ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు అభినందించారు. శాలువాలతో సన్మానించారు. మహిళా సంఘాలకు మంజూరైన పలు చెక్కులను పంపిణీ చేశారు. దివ్యాంగులకు మంజూరైన 95 వేల రూపాయల విలువగల స్కూటీలు, ల్యాప్ టాప్ లు పూర్తి సబ్సిడీతో అందించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పడిగెల భూషణ్, లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రామప్రభు ఆధ్వర్యంలో ప్రతీ శనివారశీ అన్నదానం కార్యక్రమం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ : అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో మియాపూర్ ఎఫ్ సి ఐ కాలనీలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా అనేక మంది ఆపన్నులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మహాదానం అని, ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, దయాకర్, నిమ్మల రామకృష్ణ గౌడ్,రాజశేఖర్, గిరి, నాగరాజు, బాబ్జి, జె ఎమ్ శంకర్, ఉమ కిషన్,వెంకటేశ్వర్లు, కృష్ణ, గిరి, దినేష్, శ్రీరామ్ స్థానిక నాయకులు, ట్రస్ట్ సభ్యులు, ఎ ఆర్ పి టీమ్ సభ్యులు మరియు స్వచ్ఛంద సేవకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నార్తులు భోజనం చేసిన అనంతరం రామప్రభు మరియు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం సేవాభావంతో విజయవంతంగా నిర్వహించ బడింది.

## బాటిల్లె అఫ్ బీట్స్ హైదరాబాద్ 2026 కార్యక్రమం లో పాల్గొన్న బోనాల మహేష్




శేరిలింగంపల్లి నేటి శుభోదయ :శ్రీ సత్య భారతీ కన్వెన్షన్ సెంటర్లో రాజేష్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీట్స్ ఆఫ్ బ్యాటిల్ హైదరాబాద్ 2026 కార్యక్రమంలో బోనాల మహేష్ లడ్డా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పోటీలో పాల్గొన్న డ్యాన్సర్లందరినీ మనస్ఫూర్తిగా అభినందించారు.కళాకారులు తమ ప్రతిభతో రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.యువత ఇలాంటి వేదికలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

## జగదీశ్వర్ గౌడ్ చే లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్ ల పంపిణీ



**శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. : శనివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, టి పి సి సి జనరల్ సెక్రటరీ వి.జగదీశ్వర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి సి ఎం ఆర్ ఎఫ్ పథకం పై మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబాలకు అందజేశారు.**

**అనారోగ్యం, అత్యవసర వైద్యం అవసరం ఉన్న వారికి ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందించాలనే తపనతో ప్రభుత్వం సి ఎం ఆర్ ఎఫ్ పథకం ను అమలు చేస్తూ సత్వరమే చెక్ లు అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు, లబ్ధిదారులకు అండగా నిలుస్తూ ప్రజా సేవ పట్ల మా నిబద్ధతను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం లక్ష్యంతో ప్రతి కుటుంబానికి సంక్షేమం చేరేలా కృషి చేస్తున్నారని తెలిపారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సి ఎం ఆర్ ఎఫ్ ఒక బలమైన ఆధారంగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.**

**ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటుందని, ముఖ్యంగా సంక్షోభ సమయాల్లో మరింత అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కుటుంబంలో ప్రధాన సభ్యుడు అనారోగ్యానికి గురైతే మొత్తం కుటుంబం ఇబ్బందులు పడుతుందని, అలాంటి సందర్భాల్లో సి ఎం ఆర్ ఎఫ్ ఎంతో కీలక పాత్ర పోషిస్తూ అనేక ప్రాణాలను రక్షించిందని తెలిపారు.**

## మల్కాజ్గిరిలో 99రోజుల ప్రజా పాలన సమావేశం



మల్కాజ్గిరి,మే 3(నేటి శుభోదయ):రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా శనివారం ఆనంద్ బాగ్ చౌరస్తాలోని బృందావన్ గార్డెన్స్ లో మల్కాజ్గిరి నియోజకవర్గం ప్రజాపాలన కార్యక్రమానికి మల్కాజిగిరి కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ బీ కె శ్రీనివాస్,సీనియర్ నాయకులు గుండా నిరంజన్,సానధీ శంకర్,పిట్ల శ్రీనివాస్,సురేష్ సింగ్,రవీంద్ర రెడ్డి,గౌసుదిన్,ఫరీద్,ఫరూక్,మోమిన్ భాష,హైమద్,ముబషురుదిన్,డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్,వినోద్ యాదవ్,పిట్ల నాగరాజ్,యూసఫ్,శ్రీకాంత్ ముదిరాజ్,యూసుఫ్,మహిళా అధ్యక్షులు ఆశ,యూత్ అధ్యక్షులు జీడి చరణ్జిత్ గౌడ్,కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.





## ఖమ్మం రోటరీనగర్ కాలనీలో నిలిచిపోయిన డ్రైనేజీ పనులు

**- మండుటెండల్లో కాలనీవాసుల నరకయాతన**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో గల 9వ వార్డు పరిధిలోని ఇందిరా నగర్ కాలనీలో కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం స్థానికుల పాలిట శాపంగా మారింది. రోడ్ నంబర్ 4 లోని ఇంటి నంబర్ 15-6-64/5 సమీపంలో డ్రైనేజీ నిర్మాణం కోసం రోడ్డును తవ్విన కాంట్రాక్టర్, పనులను అర్థాంతరంగా నిలిపివేసి గాలికి వదిలేశారు. ఈ మండు వేసవిలో రోడ్డుపై పేరుకుపోయిన మట్టి దిబ్బల వల్ల దుమ్ము విపరీతంగా రేగుతూ కాలనీవాసులు శ్వాసకోశ ఇబ్బందులకు గురవుతున్నారు. అసంపూర్తిగా ఉన్న గుంతల వల్ల రహదారి పూర్తిగా మూసుకు పోవడంతో, కనీసం నడవడానికి కూడా వీలులేక స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు.మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న తరుణంలో పనులు త్వరగా పూర్తి చేయాల్సింది పోయి, ఇలా రోడ్డును దిగ్బంధం చేయడంపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. అత్యవసర సేవల వాహనాలు కూడా లోపలికి వచ్చే అవకాశం లేకపోవడంతో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, ఈ వేసవి తాపం ముగిసేలోపు డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని 9వ వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సమస్యలపై ఏకరువు - అధికారులు తక్షణమే పరిష్కరించాలని సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు డిమాండ్



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28, 29, 30, 31, 32 వార్డులలో నెలకొన్న వివిధ సమస్యలపై సీపీఐ కౌన్సిలర్ దండి రంగారావు గళమెత్తారు. శనివారం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పాలేరు నియోజకవర్గస్థాయి 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు జీవనాధారమైన చెరువు ఆక్రమణకు గురవుతుందని, ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ నిర్మించాలని సూచనలు వచ్చినప్పటికీ, ఇప్పటివరకు అవి అమలు కాలేదని విమర్శించారు.సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చర్యల ఫలితంగా ప్రస్తుతం చెరువు నిండుకుండలా మారి 15 వార్డులకు నీటి ఎద్దడి సమస్య తీరిందన్నారు. అయితే చెరువు కబ్జాపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటే మున్సిపాలిటీ మొత్తానికి ఇది ప్రధాన నీటి నిల్వగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.అదే ప్రాంతంలో ఐదు ఎకరాల్లో స్మశానవాటిక ఉన్నప్పటికీ సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సంబంధిత వార్డుల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్లు పూర్తిగా లేవని, వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.తమ ప్రాంతంలో గవర్నమెంట్ భూములను ఇతరులకు కేటాయించినప్పటికీ స్థానిక ప్రజలకు ఇవ్వలేదని, గతంలో పేర్లు ప్రకటించినా ఆ ప్రక్రియ ఆగిపోయిందన్నారు. ఈ వార్డుల్లో అనేక మంది నివాస స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కార్మికుల డే స్పెషల్ యూనియన్ సభ్యులకు గిఫ్ట్ గా స్థలం కేటాయింపు సర్పంచ్

**-వెల్జాల్ సర్పంచ్ వానరాసి రాములమ్మ**



నేటిశుభోదయ: తలకొండపల్లి ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో అమాలి యూనియన్ అధ్యక్షుడు నిరడి మల్లేష్, సభ్యులకు గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన 12 బై 12 జాగల స్థలం కేటాయించడం జరిగింది.బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ ముజీబ్ ఉర్ రైమన్ శివ విజయ్ కుమార్,మస్కా వెంకటయ్య నరేందర్ పెంటయ్య విష్ణువర్ధన్ యాదవ్ వెంకటయ్య మల్లేష్ ఆంజనేయులు చెన్నయ్య శ్రీను కృష్ణయ్య బాలస్వామి రాములు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమను గుర్తిద్దాం -మాజీ ఎంపీటీసీ అంబాజీ

**-యూనియన్ అధ్యక్షుడు నీరడీ మల్లేష్**



నేటిశుభోదయ :తలకొండపల్లి హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మే డే నిలుస్తుంది. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో గ్రామంలోని అమాలి యూనియన్ అధ్యక్షుడు నీరడి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిటిసి అంబాజీ హాజరై మాట్లాడుతూ... కార్మికులందరికీ ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు ఆధునిక టెక్నాలజీ యుగంలో చాలా మంది కార్మికుల చేత చేయించుకోవాల్సిన పనులను సాంకేతికత సహాయంతో చేయించుకుంటున్నారు ఎంత టెక్నాలజీఉన్నా ఎవరు చేయాల్సిన పనులు వారు చేయాల్సిందే.రవాణా రంగం లో హమాలీ యూనియన్ సభ్యులలు,నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, సెంట్రింగ్, ఫాల్ సీలింగ్, పెయింటర్, టైల్స్ ఫిట్టింగ్ చేసేవారి పాత్ర కీలకం.ప్రస్తుతం ట్రాన్స్‌పోర్ట్ రంగంలో ఓలా, ఉబర్, ర్యాపిడో వంటివి అందుబాటులోకి వచ్చినా ఆ వాహనాలను నడపాల్సింది మాత్రం డ్రైవర్లే. ఇక కేపీహెచ్‌బీ, మూసాపేట్ ప్రాంతాల్లో కార్మికులకు పెద్ద అడ్డాలే ఉన్నాయి. కంపెనీల్లో పనిచేసే వారంతా 95 శాతం మేర రోజూవారి లేదా నెలవారీ కూలీ తీసుకునే కార్మికులే ఉన్నారు. చాలా మందికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం సైతం ఉండదు.కార్మికులు పనిచేస్తున్న ప్రదేశంలో వారికి అవసరమయ్యే పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలు, వర్క్‌మెన్ కాంపన్సేషన్ పాలసీలు ఉండేలా సంబంధిత కాంట్రాక్టర్లు,పనిచేయించుకుంటున్న యజమానులు చూసుకోవాల్సిన బాధ్యత ఉంది. అలాగే కార్మికులు లేబర్ కమిషనర్ కార్యాలయంలో పేర్లు నమోదు చేయించుకోవడం వల్ల కొన్ని ప్రయోజనాలను అందుకోవచ్చు. కార్మికులు ఐక్యంగా ఉంటూ తోటి కార్మికుడు లేదా కార్మిక కుటుంబం ఆపదలో ఉంటే వారికి అవసరమైన సహాయ, సహకారాలు అందే విధంగా చొరవతీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ విష్ణువర్ధన్ యాదవ్, విజయ్ యాదవ్, వార్డు సభ్యుడు శ్రీరామ్, మాజీ వార్డ్ సభ్యుడు శివ విజయ్ కుమార్, బోయ నరసింహ,శ్రీనివాస్ రెడ్డి,రాఘవేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, కార్మికులు కృష్ణయ్య,రాములు,వెంకటయ్య, శేఖర్, దర్శన్, తిరుపతయ్య,ఆంజనేయులు, రాజు,



## వాణిజ్య సిలిండర్ ధర ఒకేసారి వేయి రూపాయలు పెంచడం దారుణం

**- పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరగవని ప్రకటించిన బిజెపి నేతలు తల ఎక్కడ పెట్టుకుంటారు - బీసీ నేత ధనుంజయ నాయుడు సూటి ప్రశ్న**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: వాణిజ్య సిలిండర్ ధర అమాంతం పెంచడం కాదని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విమర్శించారు. శనివారం ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తికాగానే పెట్రోలియం ఉత్పత్తులు ధరలు పెంచుతారని ముందుగానే సిపిఐ పార్టీ, ప్రజా సంఘాలు ప్రజలను హెచ్చరించారని అనుకున్న విధంగానే వాణిజ్య సిలిండర్లు గతంలో మున్నెన్నడు లేని విధంగా ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలపై తన అక్కసు వెళ్లదీసుకున్నదని ఇది సామాన్యులపై భారం మోపడమేనని ముమ్మందు గృహ వినియోగదారులు ఉపయోగించుకునే సిలిండర్ ధరలు కూడా పెంచుతారని అలాగే పెట్రోల్ డీజిల్ పై కూడా ధరలు పెంచి పైశాచిక ఆనందం అనుభవిస్తారని తాజాగా పెరిగిన ధరల వల్ల ప్రధానంగా హోటల్లు రెస్టారెంట్లు చిన్న పెద్ద ఆహార వ్యాపారాలపై ఈ భారం పడదున్నదని ఇప్పటికే మూడుసార్లు పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు ఇప్పుడు గ్యాస్ ఖర్చులు పెరగడంతో మరింత ఒత్తిడి ఎదుర్కోవాల్సి వస్తుందని ఓట్లు వేసిన తర్వాత అసాధారణ రీతిలో భారాన్ని ప్రజలపై మోపడం తీవ్రమైన అన్యాయమని ఫిబ్రవరి నుంచి కేవలం 3 నెలల్లో సుమారు 1400 పెరిగిందని ఇది 81 శాతం పెరుగుదలని ఎన్నికల జిమ్మిక్కులో భాగంగా పెట్రోలు ఉత్పత్తుల ధరలు పెంచమని కేంద్ర మంత్రులు తరచూ ప్రకటనలు గుప్పిస్తూ వస్తున్నారని ఐదు రాష్ట్రాల ఎన్నికల మోయగానే మోడీ ప్రభుత్వం ఎల్పిజి సిలిండర్ల ధర పెంచడానికి ఏమాత్రం ఆలస్యం చేయలేదని ఇది మోడీ దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పేద మధ్యతరగతి వర్గాలు ముఖ్యంగా బిజెపికి ఓటు వేసేవారు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని బిజెపికి ఓటు వేయడం అంటే తమపై తామె భారం వేసుకున్నట్లుగా భావించాల్సిన సమయం ఆసన్నమైందని ధరలు తగ్గేంతవరకు ప్రజలు ఉద్యమాల బాట పట్టాలని ఆయన కోరారు.

## మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను పరిష్కారం చేయాలి

**- ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయకపోవడం వల్ల రైతులకు ఇక్కట్లు**

**- కొనుగోలు వేగవంతం చేయాలి - ట్రాన్స్పోర్ట్ , దిగుమతి సమస్యలు పరిష్కారం చేయాలి - రైతు సంఘాల సంయుక్త ఉద్యమం**





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా లో మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడిగాపులు కాస్తున్న పరిస్థితి లపై రైతు సంఘాలు సమైక్యంగా ఆందోళన, ఉద్యమం కు నిర్ణయం చేశాయి. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్ లో రైతు సంఘాల ప్రతినిధులు సంయుక్త సమావేశం జరిగింది. సమావేశం లో వివిధ రైతు సంఘాల నేతలు బొంతు రాంబాబు, దొండ పాటి రమేష్, ఉప్పల వెంకటరమణ, మలీద్ నాగేశ్వరరావు, వై ప్రకాష్ తదితరులు మాట్లాడారు. గన్ని సంచులు లారీలు అవసరమైన మేరకు సరఫరా లేక, గోదాములు దగ్గర దిగుమతి సకాలంలో పూర్తి కాక రైతుల పై అదనపు భారం పడుతుందని అన్నారు. ప్రభుత్వం రబీ సీజన్లో మొక్కజొన్న,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కోసం ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల సమస్యలు పరిష్కారం మంత్రులు, అధికారుల చేతుల్లో లేకుండా పోయింది అని అన్నారు. గన్ని సంచులు లారీలు సరఫరా చేయలేక అధికారులు చేతులు ఎత్తివేసి రైతుల కు వదిలి వేయడం వల్ల మొక్కజొన్న క్వింటాళ్ల కు నలబై, ఏభై రూపాయలు అదనపు భారం పడుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కూడా నామమాత్రంగా జరుగుతుంది అని మిల్లర్లు క్వింటాళ్ల ధాన్యం కు ఐదు నుంచి పది కేజీల తరుగు తీసి వేయిటకు అంగీకరించిన రైతులు దగ్గర మాత్రమే కొనుగోలు చేస్తున్నారు అని ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు అలంకార ప్రాయంగా ఉన్నాయి అని అన్నారు. యుద్ధప్రాతిపదికన మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు పూర్తి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మే 4 న సోమవారం ఖమ్మం జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు రైతు నిరసన ప్రదర్శన నిర్వహించాలని రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్ని తమ నిరసనను వ్యక్తం చేయాలని రైతు సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో రైతు సంఘాల నాయకులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, తాళ్ళపల్లి కృష్ణ,ప్రతాప నేని వెంకటేశ్వరరావు, కొమ్ముకంటి నాగేశ్వరరావు, ఎస్ కె ఖాసిం, బంకా మల్లయ్య, పాశం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నందు పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం 15వ డివిజన్ పుట్టకోట వందిల్ల రాంబాబు కుమారుడు మహేష్ - జాన్సీల వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర మాజీ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై వదువరులను ఆశీర్వదించారు.ఖమ్మం గట్టయ్య సెంటర్ నందు జర్నలిస్ట్ మారెడ్డి నాగేందర్ రెడ్డి,సీతల కుమార్తె కీర్తన రెడ్డి - అజయ్ వర్ధన్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై వదువరులను ఆశీర్వదించారు. శ్రీరాంనగర్ నందు తన వ్యక్తిగత గన్ మెన్ తాసిఫ్ గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నేతాజీ నగర్ నందు బిల్డర్ నంబూరి మురళి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.పుట్టకోట నందు ఇటీవల మరణించిన భీరెడ్డి విజయభాస్కర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.రేవతి సెంటర్ నందు ఆకుల భాస్కర్ రావు ఇటీవల మరణించగా వారి దశదిన ఖర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కమాన్ బజార్ నందు పెద్ది హైగ్రీవా ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మామిళ్ళగూడెం నందు దండి కోటయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సుందరయ్య నగర్ నందు బత్తుల క్రాంతి కుమార్ కుమారుడు హృదిత్య పది సంవత్సరాల బాలుడు మున్నేరులో ఈతకు వెళ్ళి మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తల్లి తండ్రులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు అని తెలుపగా వెంటనే సిపి కి ఫోన్ చేసి కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవలిసిందిగా కోరారు. సిపిఐ నాయకులు నూనె శశి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలిసి వారికి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ సొసైటీ చైర్మన్ భీరెడ్డి నాగచంద్రా రెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యుటీ మేయర్ బత్తుల మురళీ, నాయకులు మచ్చా నరేందర్,ముక్కాల రాజేష్,బుర్రి వినయ్,పొన్నం వెంకటేశ్వర్లు,మన్నే వెంకట్ రమణ,వల్లభనేని రామారావు,గొల్లపుడి రాంప్రసాద్, గార్లపాటి సంతోష్,గాదె అనిల్, షకీనా,ఉస్మాన్,రవి,మాటేటి కిరణ్,సత్యవర్ధన్ రెడ్డి,ఈశ్వర్, వసంత్, రాంబాబు, కోటేశ్వరరావు, వెంకట్,రంగారావు తదితరులు పాల్గొన్నారు.





## ఖమ్మం కమీషనర్ అభిషేక్ అగస్త్య ను కలిసిన పాలెపు వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలెపు వెంకటరమణ ఖమ్మం కమీషనర్ అభిషేక్ అగస్త్య ను కలిసి వివరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, డైనమిక్ లీడర్ డాక్టర్ తుమ్మల యుగంధర్ సహకారంతో 44 వ డివిజన్ లో విద్యుత్ పోల్స్ షిఫ్టింగ్ సంబంధించి సుమారు రూ 2,30,000 ల చెక్ ను మంజూరు చేసిన నగర కమిషన్ అభిషేక్ అగస్త్య కి అభినందనలు తెలిపారు. బాలాజి నగర్ డ్రైన్స్ కు సంబంధించి రూ 90 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది. డివిజన్ లో పలు అభివృధి కార్యక్రమాల గురించి, సమస్యల గురించి వివరించినట్లు 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ తెలిపారు.

## (రాగి అంబలి)పంపిణీ చేసిన బిజెపి నాయకుడు పల్లె తిరుపతి

**మానవసేవ యే మాధవసేవ అంటూ పల్లె తిరుపతి ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణి**




నేటిశుభోదయ:తలకొండపల్లిరంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పల్లె తిరుపతి మాట్లాడుతూ.... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సదక్ ఆలీ,మహేష్,మధు,తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగు లో పలు సూచనలు, జాగ్రత్తలు పాటిస్తే మంచి దిగుబడి


**-మేడ ధర్మారావు.**



ఏన్కూర్, నేటి శుభోదయ::భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు నీటి ప్రభావం తగ్గటంతో పామాయిల్ తోటలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పామాయిల్ సాగు రైతు మేడ ధర్మారావు అన్నారు. ఏన్కూర్ మండల కేంద్రంలోని పామాయిల్ సాగు రైతు, మాజీ ఎంపీటీసీ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ ధర్మారావు నేటి శుభోదయ ప్రతినిధి ఎమ్మెస్ గోపాలరావు తో మాట్లాడుతూ... పామాయిల్ సాగులో పద్ధతులపై రైతు లు పలు సూచనలు, జాగ్రత్తలు పాటిస్తే మంచి దిగుబడి వస్తుందని ఆయన తెలిపారు.ప్రస్తుత వేసవిలో ఆయిల్ ఫామ్ తోటలో నీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. భూగర్భజలాలు అడుగంటి బోర్లలో నీటి ప్రవాహం తగ్గటం వలన బోర్లు ఆగి ఆగి పోస్తాయ ని, ఇలాంటి సందర్భాలు లో బోరు పైపు ను క్రిందకు దించుకోవాలి సూచించారు. అదేవిధంగా డ్రిప్ పైపులు ,మైక్రో ట్యూబులు , వాటి మైక్రో జట్స్ , స్టాండ్ జోడింపు ల సమస్యలు ఉన్నపుడు నీటి ప్రవాహం వృదా గా కారిపోయి నీటి వత్తిడులు తగ్గి దిగువ వైపు నీరు ఎక్కువ ,ఎగువ వైపు నీరు తగ్గి నీరు సరిగా అందక మొక్క ఎదుగుదల తగ్గుతుందని, కొన్ని సమయాల్లో ఎరువులు సరిగా అందక మొక్కలో పోషక లోపాల సమస్య ఏర్పడుతుందని అన్నారు. నీరు తగ్గినప్పుడు నీటి వత్తిడిని పెంచడానికి వాల్స్ నియంత్రణ పద్ధతులు పాటించాలని కోరారు, పైపు లో ఎలాంటి నీటి లీకేజీ లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇది రాబోయే రోజుల్లో ఆగష్టు/ సెప్టెంబర్ నెలల్లో వచ్చే వి పి డి సమస్యల నుంచి బయటపడటానికి ఉపయోగపడుతుందని అన్నారు.



## శభాష్ లతీఫ్ బాయ్ - మాజీ ఎంపీ నామ అభినందనలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: గర్భిణీ స్త్రీల టెస్ట్‌ల కోసం అలాగే డెలివరీ సమయాల్లో ఉచితంగా తన ఆటోలో తీసుకెళ్లి హాస్పిటల్‌కు చేర్చుతున్న లతీఫ్‌ను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు "శభాష్ లతీఫ్ బాయ్" అంటూ అభినందించారు. మారుమూల గ్రామాల్లో బస్సు సౌకర్యం లేని ప్రాంతాల్లో ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని నామ తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన సమయంలో కూడా ఖర్చును పట్టించుకోకుండా, తన పంక్చర్ షాప్‌ను నడుపుతూ అవసరమైన వేళల్లో సేవలు అందించడం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా నామ స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు లతీఫ్ నామకు తెలిపారు. నామ ట్రస్ట్ ద్వారా వైరా పట్టణం, రూరల్ మండలానికి చెందిన ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందించడం, నామ తండ్రి ముత్తయ్య పేరుతో గ్రామాల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, బోర్లు వేయించడం, ఆరోగ్య సేవలు వంటి సేవ కార్యక్రమాలను లతీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాగే 17వ లోక్‌సభ కాలంలో నామ గారు తన నిధుల ద్వారా వైరాకు అందించిన అంబులెన్స్ అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగ పడుతోందని, కోవిడ్ సమయంలో కూడా తాను తన ఆటోతో సేవలు అందించానని వైరా మండలం పరిసర గ్రామాలైన స్టేజి పినపాక, సిరిపురం, కే.జి. సిరిపురం, పూసలపాడు, గౌండ్లపాలెం, నారపనేనిపల్లి, విప్పలమడక, లింగనపాలెం, గరికపాడు, దాచాపురం, సన్నాల లక్ష్మీపురం, ముసలిమడుగు, పుణ్యపురం, పాత పినపాక తదితర గ్రామాల నుండి వైరాకు గర్భిణీలను 24 గంటలు ఉచితంగా తన ఆటోలో తీసుకెళు తున్నాని లతీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ, లతీఫ్ లాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు పెరగాలని, భవిష్యత్తులో కూడా లతీఫ్ తన సేవలను మరింత విస్తరించి, మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.